ప్రజాశక్తి
తూర్పుగోదావరి
గురువారం
జనవరి - 4
2018
పేజీలు 12

నేటి నుంచి సిపిఎం జిల్లా మహాసభలు

ముస్తాబైన రాజమహేంద్రి

నేడు సుబ్రమణ్యమైదానంలో బహిరంగ సభ

కోటిపల్లి బస్టాండ్ నుంచి భారీ ప్రదర్శన

హాజరు కానున్న 150 మంది ప్రతినిధులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఈనెల 4, 5 తేదీల్లో జరుగనున్న సిపిఎం రాజమహేంద్రవరం 22వ జిల్లా మహాసభలకు రాజమహేంద్రవరం ముస్తాబైంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ జెండాలు రెవరెపలాడుతున్నాయి. ప్రధాన కూడళ్లు ఎర్ర జెండాలతో ఎరుపెక్కాయి. మహాసభల సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు జీపుజాతాతో ప్రచారం నిర్వహించారు జిల్లా మహసభలు సందర్భంగా ఈనెల 4వ తేదీన రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన ప్రారంభం కానుంది. శ్యామలా సెంటర్, మెయిన్‌రోడ్, పుష్కరఘాట్ మీదుగా సుబ్రహ్మణ్య మైదానం వరకు ప్రదర్శన జరుగనుంది. ప్రజానాట్యమండలి కళాకారులు, గిరిజన సంప్రదాయ నృత్య కళాకారులు పాల్గొంటారు. కొమ్ముదోళ్ల నృత్యం, రేల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రదర్శన అనంతరం సుబ్రహ్మణ్య మైదానంలో మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ మిడియం బాబూరావు,

వార్త 4లో


తోరణాలతో కళకళలాడుతున్న శ్యామలా సెంటర్



నగరంలో ఏర్పాటు చేసిన ప్రచార బ్యానర్లు


ఏర్పాట్లలో నిమగ్నమైన కార్యకర్తలు

విలీన మండలాల అభివృద్ధే లక్ష్యం

రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

ప్రజాశక్తి - చింతూరు

విలీన మండలాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమనిఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని యర్రంపేటలో రవాణా శాఖ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ చింతూరులోని ఐటిడిఎ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుడి ఉందన్నారు. ముంపు మండలాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వైద్య సౌకర్యాలు మెరుగు పర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విలీన మండలాల్లో ప్రత్యేక వైద్యులను నియమించటంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. చింతూరులో 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసామన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల్లో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా విలేకరులు తమకు గృహాలు నిర్మించాలని కోరుతూ విలేకరులు వినతిపత్రం అందించారు. వాహనాలకు సంబంధించిన అన్ని సేవలను అందుబాటులో ఉంచామన్నారు. ఇక్కడి ఆర్‌టిఒ కార్యాలయంలో ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్స్‌లతోపాటు 40 రకాల సౌకర్యాలను కల్పించామన్నారు. మన్య ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం రవాణాశాఖతో ఆర్‌టిఎ కార్యాలయం ప్రారంభించామన్నారు. అతి కొద్ది కాలంలో మరో 20 రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేందుకు ఆర్‌టిఎ కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. అనంతరం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలోని అదనపు భవన నిర్మాణాలకు, పోలవరం పునరావాస భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎంఎల్‌ఎ వంతల రాజేశ్వరి, ఎంఎల్‌సి రత్నాబాయి, జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, రాజమహేంద్రవరం ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, రవాణాశాఖ అధికారి వి.సిరిఆనంద్, రాంబాబు, వివి.నరసింహారావు, ప్రవీణ్ కుమార్, పరంధామరెడ్డి, టిడిపి నాయకులు ఫణీశ్వరమ్మ, ఒ.రామారావు చౌదరి, వెంకటేశ్వరావు, జహంగీర్, ఆకోజు నూకాచారి, టిఎల్.నరసింహారావు, ఎస్.బాబూరావు, సబ్‌కలెక్టర్ అభిషిక్త కిషోర్, ఒఎస్‌డి అంబురాజన్ రవిశంకర్‌రెడ్డి, డిఎస్‌పి దిలీప్ కిరణ్, మాజీఎంఎల్‌ఎ సీతంశెట్టి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పి.తేజేశ్వరరావు, ఎంపిడిఒ వెంకట రత్నం, సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప


గ్రామకంఠం భూమిలో కర్రలు పాతిన ఆక్రమణదారులు

12లో

ఆక్రమణ చెరలో గ్రామకంఠం భూమి

రంగోత్సవ్‌లో అలమండకు ప్రథమం

12లో

జన్మభూమిలో ప్రజల నిరసన


మణిని తరలిస్తున్న పోలీసులు

మెయిన్ 3లో

రిమాండ్‌కు మౌజన్ హంతకుడు

కార్టూ'నిజం'



అర్హత ఉన్నోళ్లు... వాళ్లేనయ్యా మరి!

అందరికీ అందుబాటులోకి వైద్యసేవలు

ప్రజాశక్తి - అనపర్తి

అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఎన్‌టిఆర్ వైద్యసేవలు ఉపయోగపడుతున్నాయని ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీనరసాపురం, కొప్పవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. కొప్పవరంలోని ఉపసర్పంచి తాడి సూరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మామిడాడ, బిక్కవోలు, అనపర్తిగ్రామాల్లో అత్యాధునిక ఆసుపత్రి భవనాలు నిర్మించామని, అనపర్తిలో త్వరలో ప్రారంభం కాబోతున్న ఆసుపత్రి భవనం రూ.ఐదున్నర కోట్లతో నిర్మించామన్నారు.

మండపేట : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అన్నారు. మండలంలోని అర్తమూరులో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెసి మల్లికార్జున, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదే విధంగా పట్టణంలోని టౌన్‌హాలు వద్ద 22,23,24,25 వార్డులకు సంబంధించి జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు.

కపిలేశ్వరపురం : ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కాదా వెంకట రాంబాబు, మండలప్రత్యేకాధికారి ఎన్‌వివి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నిడసనమెట్ట, వడ్లమూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు.

ఆలమూరు : మండలంలోని బిబిలంక భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని చైతన్య వ్యవసాయ కూలీ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్థానిక జన్మభూమి మా ఊరులో బుధవారం అడ్డుకున్నారు. దీంతో సిఐ కె.లక్ష్మణరెడ్డి, ఎస్ఐ పి.దొరరాజుల పర్యవేక్షణలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీ నాయకులు, జనుపల్లి సత్తిబాబు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా భూముల సమస్యలతో స్థానిక దళితులు నలిగిపోతున్నారన్నారు. అధికారులకు ఎన్నో వినతులు అందజేశామని ఇంతవరకు పరిష్కరించలేదన్నారు.

అలాగే నవాబుపేటలో సర్పంచి బి.గురుచంద్ర స్వరూప్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు సభలో శాసనమండలి ఉపాధ్యక్షులు రెడ్డి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.



ఆలమూరులో...



మండపేటలో...



కపిలేశ్వరపురంలో...



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

పాలిటెక్నిక్ విద్యార్థికి బంగారు పతకాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి ఎం.మురళీకృష్ణ రెండు బంగారు పతకాలను సాధించాడు. 100 మీటర్లు, 200 మీటర్లు పరుగుపందెంలో రెండు బంగారు పతకాలు, లాంగ్‌జంప్‌లో వెండి పతకాన్ని సాధించడమే కాకుండా ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను కూడా సాధించి రామచంద్రపురం కీర్తిప్రతిష్టలను శిఖర స్థాయికి చేర్చాడు. ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన మురళీకృష్ణకు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ సూరీడు బహుమతులను, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విద్యార్థికి అనునిత్యం మార్గదర్శకుడిగా నిలిచిన కళాశాల ప్రిన్సిపాల్ కె.తాతాజీ, కృత్తివెంటి పేర్రాజు పంతులు జాతీయ ఉన్నత పాఠశాల పిఇటి అప్పాజీలు మురళీ కృష్ణ పతకాలను సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

చంద్రు కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వడ్లమూరుకు చెందిన చంద్రు సత్యనారాయణమూర్తి కుటుంబాన్ని బుధవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఆయన తల్లి చంద్రు భూలోకవతి సోమవారం మృతి చెందారు. ఆమెకు ఐదుగురు కుమారులు ఉన్నారు. ఆమె పెద్ద కుమారుడు సత్యనారాయణమూర్తి ఆలమూరు తాలూకా రైస్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు చంద్రు సత్తిబాబు మాజీ జడ్పిటిసిగాను, ఆయన భార్య మాజీ ఎంపిపిగా పనిచేసి రాజకీయ రంగాల్లో పేరుప్రఖ్యాతలు గడించారు. ఈసందర్భంగా బుధవారం వారి కుటుంబసభ్యులను ఎంపిపి కాదా వెంకటరాంబాబు, వైస్ ఎంపిపిజగ్గల శ్రీహరిరావు, మాజీ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్‌జీ, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, తదితర ప్రముఖులు పరామర్శించి సంతాపం తెలిపారు.

చొప్పెళ్లలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెళ్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మెర్ల సత్యవతి గోపాలస్వామి మాట్లాడుతూ వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో ఉత్తేజాన్ని నింపేందుకే ముందుగా ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో ముగ్గుల పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు, పశు ప్రదర్శనలు వంటివి నిర్వహించామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి అనసూరి ఆంజనేయులు, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు జాంపోలు వెంకట్రావు, సెక్రటరీ ఎం.శివకుమార్, టిడిపి మండల కార్యదర్శి రాయుడు సూరిబాబు, పిహెచ్‌సి అధ్యక్షులు ఆకుల రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రదర్శనలో సర్పంచ్ మెర్ల సత్యవతి గోపాలస్వామి

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



మండపేటలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు

ప్రజాశక్తి - మండపేట

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సావిత్రిబాయి పూలే 185వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బిసి సంఘ కార్యాలయం వద్ద ఆ సంఘ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని ద్వారపూడిలో జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం కాకర్ల రవికుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.స్వామిప్రసాద్, కెవి శ్రీనివాసరావు, కె.కళ్యాణి, ఎవి శారద పాల్గొన్నారు.

రామచంద్రపురం : సామాజిక విప్లవకారిణి, భారత ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను నియోజకవర్గ బీసి సేన అధ్యక్షులు ఎట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ద్రాక్షారామ పూలే సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసి సంఘం అధ్యక్షులు పంపన రామకృష్ణ, యంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఆకుమర్తి చిన మాదిగ, యంపిటిసిలు యాట్ల రోజారాణి, కొప్పిశెట్టి చంద్రావతి, కడలి దుర్గ, పిల్లి నాగజ్యోతి, రెడ్డి సురేష్, యం ఇజ్రాయిల్, జి సోమరాజు, కడలి రాంపండు, జె హరిబాబు, బి చిట్టు , పి రాము, యం శ్రీనివాస్, టి సత్యారావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి
3
క్రైం వార్తలు
గురువారం 4 జనవరి 2018

ఇద్దరు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. రాజానగరం మండలం శాంతినగర్‌కు చెందిన వానపల్లి శాంతి భర్త సత్తిబాబు మద్యం తాగి వచ్చి ప్రతిజోజు వేధింపులకు గురి చేస్తుంటాడు. దీంతో మనస్తాపానికి గురైన శాంతి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేపర్‌మిల్లు ఎదురుగా ఉన్న ఆర్‌అండ్‌బి కాలనీకి చెందిన మిరియాల కృష్ణవేణి భర్త తనను అనుమానించి వేధించాడని మనస్తాపానికి గురై బాత్రూమ్‌లో ఉన్న పినాయిల్‌ను తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఇది గమనించిన భర్త ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దాడి చేసి సెల్‌ఫోన్ అపహరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

వ్యక్తిపై దాడి చేసి సెల్‌ఫోన్‌ను అపహరించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. శాటిలైట్ సిటీకి చెందిన యర్రా సాయి స్వామి మంగళవారం రాత్రి తన ఆటోను నడుపుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో హుకుంపేట వద్దకు వెళ్లేసరికి నాయుడు, మరో వ్యక్తి ఆటో ఆపి దాడి చేసి అతని జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను, నగదు లాక్కుని పరారయ్యాడు. ఇది గమనంచిన స్థానికులు దాడిలో గాయపడిన సాయిస్వామిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద గుర్తు తెలియని సుమారు 55 ఏళ్ల వ్యక్తి మృతి చెంది ఉండడంతో వన్‌టౌన్ పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోకవరం బస్టాండ్ వద్ద గుర్తు తెలియని 38 ఏళ్ల వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

బెస్తావారి వీధికి చెందిన యర్నాగుల ఆదినారాయణ మంగళవారం రాత్రి తన బెడ్‌రూంలో రెండు సెల్‌ఫోన్లు పెట్టుకుని నిద్రించాడు. దొంగలు కిటికీలోంచి సెల్‌ఫోన్‌లను అపహరించుకుపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సారా కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ పి.నాగభూషణం తెలిపారు. ఈ దాడుల్లో రంగంపేట మండలం మర్రిపూడికి చెందిన చంద్రమళ్ల భద్రరావును, జగ్గంపేట మండలం ఇర్రిపాకకు చెందిన ఉల్లి చంద్రరావును, జె.కొత్తూరుకు చెందిన కేశబోయిన కనకయ్యను, గుత్తుల రాఘవను, పెద్దాపురం మండలం కట్టమూరుకు చెందిన కుర్రే రాజును అరెస్టుచేశారు.

మహిళలకు సావిత్రిబాయి ఆదర్శం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం కార్పొరేషన్

మహిళా లోకానికి సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు అరుణ, శాంతకుమారి అన్నారు. మహాత్మ జ్యోతిరావ్‌పూలే సతీమణి సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బాలాజీపేట మున్సిపల్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళలకు చేసిన సేవలను కొనియాడారు

చంద్రబాబును కలిసిన స్టాలిన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం అర్బన్



సిఎంకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న స్టాలిన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జిల్లా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు బుధవారం వెలగపూడి సచివాలయంలో కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి ఉపప్రణాళిక నిధులు నూటికి నూరు శాతం ఖర్చయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు వచ్చిన నేపథ్యంలో నిధుల ఖర్చుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రానున్న బడ్జెట్‌లో నూతన పథకాలను ప్రవేశపెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రస్తుత పథకాలతో పాటు ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు నిధులు కేటాయించాలని, శ్మశానవాటికల అభివృద్ధికి ఉపప్రణాళికల నిధులు మంజూరు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపర్చాలని, పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేశంలో అమలుచేస్తున్న దళిత, గిరిజన సంక్షేమ పథకాలపై చంద్రబాబుకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాకినాడ కార్పొరేషన్‌కు రూ.110 కోట్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టిసబ్‌ప్లాన్ అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుక ివెళ్లడంలో స్టాలిన్‌బాబు కృషిని ముఖ్యమంత్రి అభినందిస్తూ మరింత ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రకాష్‌కుమార్, ఇందుకూరి నరసింహరాజు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - అమలాపురం:

రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు గత నెల 15వ తేదీ నుంచి నల్ల బాడ్జీలతో నిరసన తెలియజేస్తూ విధులు నిర్వహిస్తున్నామని అమలాపురం డివిజన్ ప్రెసిడెంట్ పివిఆర్ నాయుడు తెలిపారు. భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే చూడాలని డివిజన్ ఇంజినీర్, ఆపరేషన్, ఎపిఇపిడిసిఎల్ వారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేసి డిపార్టుమెంటు నేరుగా జీతాలు ఇవ్వాలని, కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, దశలవారీగా కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, బిల్లు కలెక్టర్లు, మీటర్ రీడర్లకు పీసు రేట్ రద్దుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో వినతపత్రం అందించినట్లు నాయుడు తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో వి.రాజాబాబు, కె.రాము, జి.శ్రీధర్, ఎవివి.దుర్గాప్రసాద్, ఎంవి.బ్రహ్మాం తదితరులు ఉన్నారు.

గిరిజనులకు నాణ్యమైన సరుకులను విక్రయించాలి

ప్రజాశక్తి - రాజవొమ్మంగి

నిరుపేదలు, నిరక్షరాసులైన గిరిజనులకు నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించి వారి ఆరోగ్యాన్ని రక్షించాలని ట్రెయినీ కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. మండలంలో పలు గ్రామాల్లో వెలుగు ద్వారా అమలు చేపడుతున్న పలు పథకాలను బుధవారం ఆయన పరిశీలించారు. నిత్యావసర సరుకుల వస్తువులను విక్రయించి లోడల్ స్టోర్స్‌ను పరిశీలించారు. అందులో విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వణకరాయిలో మహిళల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న కోళ్ళ పరిశ్రమను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు గణేష్, శ్రీనివాస్, ఎపిఎం ఎన్.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

15వ రోజుకు రిలే నిరాహారదీక్షలు

ప్రజాశక్తి - అల్లవరం

ఓడలరేవు గ్రామంలో అభివృద్ధి కోసం చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారంతో 15వ రోజుకు చేరుకుంది. కోనసీమ అగ్నికుల క్షత్రియులు అధ్యక్షుడు చింతా రామకృష్ణ, ఇతర నాయకులు కలిసి వారికి మద్దతు తెలిపారు. వీరి సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి సోమరాజు, కోలాడి శ్రీధర్, ఇసినేసల్లి పవన్‌కుమార్‌వర్మ కర్రి దుర్గ, నడవపల్లి సూర్యకాంతం, మధుర పుష్ప పాల్గొన్నారు.

పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రాజవొమ్మంగి

ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరావు అన్నారు. కళాశాలలో బుధవారం విద్యార్థులతో నిర్వహించని సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రన్న బీమాలో ఉన్నవారి కుటుంబాలన్నింటికి ప్రభుత్వం ఉపకర వేతనాలను అందిస్తుందన్నారు. వాటితో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను కొనుగోలు చేసుకోవాలన్నారు. పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి వంశీ మాట్లాడుతూ మన్యంలో మలేరియా బారిన పడకుండా ప్రతి ఒక్క రూ దోమతెరలు వాడాలని, నిల్వ నీరు లేకుండా చూడాలని పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు బి.శ్రీకృష్ణ, అప్పన్నబాబు, వైద్యాధికారి మహేష్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి సభలకు సమస్యల వెల్లువ

ప్రజాశక్తి - విఆర్‌పురం



ప్రజలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో ప్రజలు స్థానిక సమస్యలను వెలుగెత్తి చాటుతున్నారు. బుధవారం జన్మభూమి రెండవ రోజు కార్యక్రమాలు రామవారం, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగాయి. గ్రామంలో జరుగుతున్న జన్మభూమికి అధికారులు వస్తుండగా, జన్మభూమిలో పాల్గొనేందుకు ప్రజలు సక్తి చూపని పరిస్థితి కనబడుతుంది. జన్మభూమి గ్రామసభలకు హాజరవుతున్న ప్రజలు తమ సమస్యలను అధికారుల ఎదుట వెలుగెత్తి చాటుతున్నారు. నాలుగో విడత జన్మభూమిలో పింఛన్లు, రేషన్ కార్డులు, పోడు భూములకు పట్టాల కోసం అనేక సమస్యలపై ప్రజలు అధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. వాటిలో కొన్ని కూడా పరిష్కారం కాకపోవటంతో అధికారులను నిలదీస్తున్నారు. రామవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కుంజా నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో స్థానిక ప్రజలు చంద్రన్న బీమా పత్రాలు అందటంలేదని చెప్పారు. గ్రామాల్లో వికలాంగులు, వితంతువులు, వృద్ధులు పింఛన్లు తీసుకుంటున్న వారి వివరాలు గ్రామసభలో తెలపాలని స్థానికులు పట్టుపట్టారు. కార్యాదర్శులు బదిలీపై వెళ్లారని, ప్రస్తుతం సమాచారం తమ వద్ద లేదని ఎంపిడిఒ కె.రామలింగేశ్వరావు చెప్పారు. చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నమట్టపల్లిలో సర్పంచ్ కారం శివరాం అధ్యక్షతన జరిగిన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శిరమయ్య, స్పెషల్ ఆఫీసర్ నారాయణరాజు, ఎంఇఒ వివి.లక్ష్మీనారాయణ, సిడిపిఒ శంషాద్‌బేగం, ఆర్ఐ సుబ్బారావు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలోని డివి.కోట, దొరచింతలపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గతేడాది జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులు ఇప్పటికి పరిష్కారం కాలేదని గిరిజనులు గ్రామసభను అడ్డుకున్నారు. సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని అధికారులుెప్పడంతో గిరిజనులు వెనుదిరిగారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ అధికారులు కూలీలకు గునపాలు పంపిణీ చేశారు. గిరిజన గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి బివిఎస్‌ఎస్.మూర్తి, ఎంపిడిఒ కె.సూర్యనారాయణ, తహశీల్దార్, ఎస్ఐ తులసీరామ్, ఉపాధి హామీ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సైకిల్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రాచపల్లి అడ్డరోడ్డు హైవేపై బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచపల్లి గ్రామానికి చెందిన భూతుకూరి సత్యనారాయణ(50) సైకిల్‌పై వెళ్తుండగా అడ్డరోడ్డు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇది గమనించిన స్థానికులు సత్యనారాయణను ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైని చికిత్స నిమిత్తం కాకినాడ తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు.

మోటార్ సైకిల్ చోరీ

ప్రజాశక్తి - బిక్కవోలు

బిక్కవోలు సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ వినయ్‌ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మూరు గ్రామానికి చెందిన కేతా బాలవినోద్ ప్రశాంత్‌కుమార్ బుధవారం సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి పూజ చేయించుకునేందుకు వచ్చాడు. ఆలయం బయట బైక్ పార్క్ చేసి లోపలికి వెళ్లాడు. పూజా కార్యక్రమం ముగించుకుని బయటకు వచ్చేసరికి బైక్ లేదు. దీంతో అపహరణకు గురైనట్లు గుర్తించిన ప్రశాంత్‌కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

పలువురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలో మహిపాల చెరువు ప్రాంతానికి చెందిన గంటి భీముడు, వడ్డి ఏడుకొండలు సరిహద్దు వివాదంపై చేసిన ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.ప్రభాకరరావు తెలిపారు. రెడ్డివారిపాలెంకు చెందిన గోవ్వాల వెంకటేశ్వరరావుపై దోమ్మేటి నాగేశ్వరరావు, అతని కుమారుడు దాడిచేసి గాయపర్చిన ఘటనపై బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి బి.స్వామి తెలిపారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులు అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నార్కెడిమిల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మాజీ సర్పంచ్ మద్దింశెట్టి వెంకన్న విగ్రహాన్ని ద్వంసం చేశారు. వెంకన్న కుమారుడు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నల్లి సురేష్‌తో పాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హజరు పర్చినట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

ఇన్నీసుపేటకు చెందిన కేతా లక్ష్మి వద్దకు ఓ గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం గవర్నమెంట్ ఆఫీసర్‌ని అని చెప్పి వచ్చాడు. చంద్రన్న పథకం ద్వారా రూ.లక్ష నగదు ఇస్తామని, ఆధార్‌కార్డు, ఫొటో కావాలని అడిగి, ఆధార్ కార్డు జిరాక్స్‌కని తీసుకెళ్తూ కేతాలక్ష్మి మెడలో రెండున్నర కాసుల బంగారు మంగళసూత్రాలను లాక్కుని పరారయ్యాడు. దీంతో బాధితురాలు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

బైక్, లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

పెద్దాపురం మండలం తూర్పుపాలెంకు చెందిన అడబాల సత్యనారాయణ స్వామి బుధవారం రాజమహేంద్రవరం వచ్చి తిరిగి పెద్దాపురం బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో దివాన్‌చెరువు వద్దకు వెళ్లేసరికి వెనుక నుంచి లారీ బైక్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇది గమనించిన స్థానికులు అతడిని 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అల్లవరం

గోడిలంక పిహెచ్‌సి సమీపంలో గోడిలంక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాశి సుబ్రహ్మణ్యం(సుబ్బు) అనుమానాస్పద స్థితిలో మృతి చెంది పడిఉన్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుబ్బు హత్యకు గురయ్యాడా..? లేక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

నేటి నుంచి సిపిఎం జిల్లా మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్.కృష్ణమూర్తి, దడాల సుబ్బారావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. బహిరంగ సభ సందర్భంగా గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రజానాట్యమండలి కళాకారుల అభ్యుదయ గీతాలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి. ఈ సభ అనంతరం సాయంత్రం 6 గంటలకు రాజమహేంద్రవరంలోని రివర్‌బేలో 150 మంది ప్రతినిధులతో ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. ఈ సభలో ప్రారంభ ఉపన్యాసం అనంతరం కార్యదర్శి నివేదిక, తీర్మానాలు, చర్చలు ఉంటాయి. ఈనెల 5వ తేదీన జరగనున్న ప్రతినిధుల మహాసభకు భద్రాచలం ఎంఎల్‌ఎ సున్నం రాజయ్య హాజరు కానున్నారు. 5వ తేదీ ఉదయం 8.30గంటలకు ప్రారంభం కానున్న ప్రతినిధుల సభలో కార్యద్శి నివేదికపై చర్చ జరుగుతుంది. అనంతరం అనేక తీర్మానాలను సభ ఆమోదించనుంది. ఆ తర్వాత జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరగనుంది. మహాసభలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్న పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేస్తున్న ప్రజా ఉద్యమాలకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. బహిరంగ సభకు అందరూ హాజరు కావాలని కోరారు. మహాసభల సందర్భంగా జీపు జాతా నిర్వహించి, ప్రజలను చైతన్య పరిచారు. ఈ జాతాలో జె.అబ్బాయిరెడ్డి, ఎన్.రంగ, కె.రమణ, కెఎస్‌వి రామచంద్రరావు, ఎస్.సోమేశ్వరరావు, పి.దివ్య, ఎన్.రాజు, పి.వెంకటరమణ ఉన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ చేసిన పోరాటాలను వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కళాకారులు గీతాలను ఆలపించారు.

పాస్టర్స్ కమిటీ అధ్యక్షునిగా జాన్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం ఫెలోషిప్ పాస్టర్స్ కమిటీ అధ్యక్షులుగా పలివెల జాన్ ఎంపికయ్యారు. గురువారం స్థానిక కొండయ్యపేటలోని ప్రశాంతకుమార్, దొండపాటి మరియమ్మ వారి చర్చిలో జరిగిన పాస్టర్స్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షులుగా ప్రకాష్‌పాల్, కార్యదర్శిగా జె. జోషఫ్‌కుమార్, సహాయకార్యదర్శిగా ఎమ్. రాజు, కోశాధికారిగా దండి వెంకటపాల్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జి. విద్యాసాగర్, పలివెల సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జన్మభూమి గ్రామసభలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలో బుధవారం 9,10,11, 12 వార్డులకు సంబంధించి ఆయా వార్డుల కౌన్సిలర్లు కురసాల సూర్యవతి, మాజీ వైస్ చైర్మన్ త్సల్కి సత్యభాస్కరావు, కొయ్యన రాజు, బేదంపూడి సత్తిబాబుల ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో అమలుచేస్తున్న సంక్షేమపథకాలు వివరించారు. అర్హులందరూ సంక్షేమపథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సమస్యలుంటే దరఖాస్తుల ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొరిపూరి రాజు, కమిషనర్ బి.ఆర్ శేషాద్రి, డిఇఇ ఆర్. రమేష్‌బాబు, టిపిఒ జి. భాస్కరావు, ఎఇలు పివి సుధాకర్, కె. లోవరాజు, సిపిఎస్ బి. రాణి సంయుక్త, మేనేజర్ ఎంఆర్‌విఆర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిడ్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి సహకరిస్తా : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - అమలాపురం

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకరిస్తానని అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. కోనసీమ సెంట్రల్ డెల్టా ఫిష్ మర్చంట్స్ వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యాన రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఎంఎల్‌ఎ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ధర్మాడి చిన ఏడుకొండలు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, సెక్రటరీ శ్రీను, కోశాధికారి పుత్రయ్య, జాయింట్ సెక్రటరీ శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి మండలంలోని తొత్తరమూడిలో బుధవారం ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఐద్వా సీనియర్ నాయకురాలు కుడుపూడి రాఘవమ్మ ఘన నివాళులర్పించారు. అనంతరం ఐద్వా సీనియర్ నాయకురాలు రాఘవమ్మ మాట్లాడుతూ సావిత్రిభాయ్ నేటి మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు. మహిళా ఉపాధ్యాయురాలుగా చాందసవాదులను ఎదిరించిన ఘనత సావిత్రిభాయ్ పూలేకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, భవానీ, సత్యవతి, రామలక్ష్మి, సత్యదుర్గ, సత్యనారాయణమ్మ, లావణ్య, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ అయినవిల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిభాయ్ పూలే 188వ జయంతి వేడుకలను ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నపతాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జెఎసి సెక్రటరీ ఐ. వెంకటేశ్వరావు మాట్లాడుతూ సావిత్రి భాయ్ సమాజానికి అందించన సేవలను పేర్కొన్నారు.



నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా అనేక పాఠశాలలను స్థాపించారని, మమిళా విద్యను సమాజానికి అందించిన ఘనత సావిత్రిభాయ్ పూలేకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టిలంక ప్రాథమిక పాఠశాల నాగలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సలాది పుల్లయ్యనాయుడు, జెడ్పిటిసి గంగుమళ్ళ కాళీ అన్నపూర్ణ, దంగుడు చిర్యాశ్రీనివాసరావు, సుబ్బలక్ష్మి, బంగారాజు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి సమాజానికి స్ఫూర్తి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

దేశంలో తొలి ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే సమాజానికి స్ఫూర్తి అని ఐద్వా జిల్లా కార్యదర్శి సిహెచ్.రమణి అన్నారు. కాకినాడలోని తూరంగా నాయీ బ్రాహ్మణ కాలనీలో బుధవారం ఐ.విజయ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు చదువరాదని కఠినమైన ఆంక్షలు ఉన్న రోజుల్లో ఆమె ఎంతో తెగువతో పోరాటం చేశారని కొనియాడారు. చాందసభావాలు వెంటాడుతునన్న ఈ రోజుల్లో సావిగ్రిబాయి ఆశయాలను కొనసాగించమే ఆమెకు నిజమైన నివాళి అని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ సంక్షేమఫలాలు అందించడమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని రాజపూడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడేల రాణి, వైస్‌ఎంపిపి మారిశెట్టి భద్రం, ఎఎంసి చైర్మన్ ఎస్‌విఎస్ అప్పలరాజు, ఎంపిడిఒ జి.వాసుదేవరావు, సర్పంచ్ నంగన సత్యనారాయణ, తహశీల్దార్ ఎల్.శివమ్మ పాల్గొన్నారు.

ఏలేశ్వరం : మండలంలోని తూర్పులక్ష్మిపురం గ్రామంలో సర్పంచ్ సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జన్మభూమిలో ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎన్ రత్నకుమారి, ఎంఇఒ బి.అబ్బాయి, గృహనిర్మాణ ఎఇ ముద్రగడ నాయుడు ఉన్నారు.

పిఠాపురం : అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని స్థానిక ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్ వర్మ అన్నారు. పిఠాపురం మున్సిపాలిటీలో గురువారం 1, 30 వార్డుల్లో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

గండేపల్లి : పేదల సంక్షేమానికి సిఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని తాళ్ళూరు పంచాయతీ కార్యాలయం వద్ద పైడ్ని వెంకటేశ్వరావు అధ్యక్షతన బొర్రంపాడు గ్రామంలో సర్పంచ్ పల్లపు విష్ణుచక్రం ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎస్‌విఎస్ అప్పలరాజు, రాష్ట్ర గృహనిర్మాణశాఖ డైరక్టర్ కందుల కొండయ్యదొర, జెడ్పిటిసి యర్రంశెట్టి వెంకలక్ష్మిబాబ్జి, పిడిఒ దేవిడ్‌రాజు, అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు కొత్త కొండబాబు పాల్గొన్నారు.

కరప : ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి చేపట్టినట్టు ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి అన్నారు. జెడ్.భావవరం, పెనుగుదురు సర్పంచులు పంపన మణి, పులప కూర కుంతీభవానీ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, జెడ్‌పిటిసి సింహాద్రి, ఎంపిపి శ్రీనివాసరావు, ఎంపిడిఒ కామశాస్త్రి పాల్గొన్నారు.

పెదపూడి : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం అచ్యుతాపురత్రయంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌టిసి చిర్రా వరప్రసాదరావు, సర్పంచ్ గుండా దేవికా రాణి, మార్ని వెంకట రామారావు, ఎంపిటిసి ఆరుమిల్లి అన్నపూర్ణ, ప్రత్యేక నోడల్ అధికారి సీతామహాలక్ష్మి, వ్యవసాయ శాఖ ఎడి జయరామలక్ష్మి, మూకల శ్రీరాములు, టేకుమూడి రాంబాబు, ఎపి త్రయం సొసైటీ ఉపాధ్యక్షులు పెదకాపు, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు : జన్మభూమి - మా ఊరు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. ఉప్పంగల, ఇంజరం పంచాయతీల్లో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉప్పంగల సర్పంచ్ మట్టపర్తి ఈశ్వరి, ఇంజరం సర్పంచ్ ఆకెళ్ల వెంకటసుబ్రహ్మణ్య లలిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి ఎస్‌ఎంసి చైర్మన్ లక్ష్మణరావు, జెడ్‌పిటిసి రామలక్ష్మి, ఎఎంసి చైర్మన్ గంగ ఎంంపిటిసి మేడిశెట్టి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సామర్లకోట : సామర్లకోట పట్టణంలో 6, 30 వార్డుల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు పట్టణ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 6వ వార్డులో కౌన్సిలర్ ఊబా జాన్‌మోజెష్, 30వ వార్డు కౌన్సిలర్ బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మన్యం పద్మవతి, కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మన్యం చంద్రరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కాకినాడ : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు తెలిపారు. 11, 12, 13 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సత్తిబాబు, కమిషనర్ శివపార్వతి, కార్పొరేటర్లు గద్దేపల్లి దానమ్మ, తుమ్మల సునీత, ఒమ్మి బాలాజీతో పాటు గద్దేపల్లి దాసు, తుమ్మల రమేష్, ఐసిడిఎస్ అధికారి పంతం సావిత్రి , అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, టిపిఆర్ఒ భాస్కరరావు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలపరిధిలోని చంద్రమాంపల్లి, చదలాడ, తిరుపతి, ఉలిమేశ్వరం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో చంద్రన్నకానుకల కిట్లు పంపిణిచేశారు. అలాగే ఈ నాలుగు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి. వసంతమాధవి, తహశీల్దార్ జి. వరహాలయ్య, ఇఒ పిఆర్‌డి హిమామహేశ్వరీ, ఎంపిపి గుడాల రమేష్ జెడ్పిటిసి సుందరపల్లి శివనాగరాజు, సర్పంచ్‌ల మండల అధ్యక్షులు వెంకట శ్రీనివాస రావు, ఎఎంసీ చైర్మన్ రాజాబ్బాయి, ఎపిఎం, పాల్గొన్నారు.



చంద్రన్న కిట్లు పంపిణిచేస్తున్న ఎంపిపి

ధరల సమాచారం

కూరగాయల ధరలు (రైతు బజార్ నిన్నటివి)

కూరగాయలు	(కిలో రూ.	కూరగాయలు	(కిలో రూ.)
టమాటా	34	ఉల్లిపాయలు	25
వంకాయ	14	బంగాళాదుంప	11
వంకాయ(దొమ్మేరు)	14	చేమ, కంద	22, 20
వంకాయ(గులాబి)	12	అల్లం	32
పచ్చిమిర్చి	24	బొబ్బర్లు	24
బెండ	22	పొట్లకాయ	12
కాకరకాయ	22	ఆనబకాయ	10
బీరకాయ	18	అరిటికాయ	5
దొండకాయ	18	దోసకాయ	8
కాలీఫ్లవర్	-	కీరదోస	-
క్యాబేజీ	30	పెండలం	28
క్యారెట్	28	బీన్స్‌కాయ-గింజలు	64
చిక్కుళ్లు	32	క్యాప్సికమ్	64
గోరుచిక్కుళ్లు	34	చిలకడదుంప	17
		బఠాణి	26
		బీట్‌రూట్	48

నిత్యావసరాల ధరలు కిలో (రూ.)

కందిపప్పు	70
పెసరపప్పు	80
సెనగపప్పు	85
మినపప్పు	76
ఇడ్లీ రవ్వ	26
మైదా	30
బన్సీనూక	34
పెసలు	30
వెల్లుల్లి	100
పంచదార	42
బెల్లం	52
జీలకర్ర	125
ఆవాలు	45-50
గోకవరం చింతపండు	110
పువ్వు చింతపండు	96
ఎండుమిర్చి	100
వేరుసెనగుళ్లు	110

బియ్యం	50కిలోలు (రూ.)
పిఎల్.మసూరి	1500-1600
సోనామసూరి	1600-2000
కర్నూలు సోనా	1650-2000
బిపిటి	2100-2200
స్టీమ్ సోనా	1350-1600
కళ్యాణి	2700-2900

నూనెలు	కిలో(రూ.)
సన్‌ఫ్లవర్	80
వనస్పతి	66-78
వేరుశనగ	115
గానుగ నూనె	186
పామాయిల్	62
సోయాబీన్	75-80
రైస్‌బ్రాన్ ఆయిల్	65-80

బంగారం

24 క్యారెట్లు (10 గ్రా) 30,850

వెండి (కిలో) 38,575

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి క్వింటాళ్లలో	ధర (నిన్నటి) (రూ॥లలో)
కొత్త కొబ్బరి	10,000
రెండో రకం	
కురిడీ గండేరా (పాత)	11,500
గటగట (పాత)	7,500
గండేరా (కొత్త)	11,000
గటగట (కొత్త)	7,000
నీటికాయ(వెయ్యింటికి)	
పాత(ముక్కుడు)కాయ	10,000- 10,500
కొత్త(పచ్చి)కాయ	10,000- 11,500
కొబ్బరినూనె మార్కెట్	
15 కిలోలకు	2,100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కంటికి (నిన్నటివి)

రకం	గరిష్టం రూ.	కనిష్టం రూ.
కర్పూర	350	200
చక్రకేళి (తెలుపు)	350	150
చక్రకేళి (ఎరుపు)	500	300
అమృతపాణి	340	250
భుషావళి (పచ్చ)	250	100
దేశవాళి (కూర అరటి)	300	100

అనపర్తి నాన్‌వెజ్ రూ.కిలో

ఫారం	రూ.90
రిటైల్ లైవ్	రూ. 105
బ్రాయిలర్	రూ.147
స్కిన్‌లెస్	రూ.173
కోడిగుడ్డు(రైతు ధర)	రూ.3.75
మటన్	రూ.420
చేప	రూ.150

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్స్ (కిలో ఒక్కటింకి రూ.లలో) నిన్నటివి

20 కౌంట్ - 680	42 కౌంట్ - 380	51-60 - 340
25 కౌంట్ - 500	43- 45 - 380	63-70 - 300
30 కౌంట్ - 440	46-47 - 370	73-80 - 290
32 కౌంట్ - 420	50 కౌంట్ - 360	83-90- 270
40 కౌంట్ - 410		93-100 - 240

నేటి సినిమా

కాకినాడ : తిరుమల : జుమాంజి **వీర్ కమల్ :** 2కంట్రీస్ **ఆనంద్ :** 2కంట్రీస్, **అంజని :** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్ :** ఒక్క క్షణం, **గీత్ :** జుమాంజి (మార్నింగ్ షో, మ్యాట్నీ) టైగర్ జిందాహై (ఫస్ట్ షో, సెకండ్‌షో) **దేవీస్క్రీన్ 1 :** ఎంసిఎ, **దేవీస్క్రీన్ 2 :** ఆక్సిజన్, **దేవీ స్క్రీన్ -3** 2కంట్రీస్ **శ్రీప్రియ :** ఎంసిఎ **పద్మప్రియ:** హలో **సిఅండ్‌సి-1** ఎంసిఎ, **సిఅండ్‌సి-2 :** హలో, **లక్ష్మి:** ఒక్కక్షణం, **సత్యగౌరి :** గృహం

రాజమహేంద్రవరం :- శ్యామల : రాజా ది గ్రేట్, **కుమారి :** ఎంసిఎ, **అనుశ్రీ సినిమాస్ :** మళ్లీరావా, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశీ :** మళ్లీ రావా..., **మేనక :** జుమాంజి, **స్వామి :** హలో, **అశోక :** ఎంసిఎ, **గీతాఅప్సర :** ఎంసిఎ, **శివజ్యోతి :** 2కంట్రీస్, **నాగదేవి :** జవాన్ **సూర్యాప్యాలెస్ :** ఒక్కక్షణం, **సూర్యామినీ :** జుమాంజి, **రాజా :** ఎంసిఎ **విఎస్‌మహాల్ :** ఎంసిఎ,

ధవళేశ్వరం : మురళీ కృష్ణ : 2కంట్రీస్

అమలాపురం : వెంకట పద్మావతి సినీ ఫ్లెక్స్ (వి.పి.సి) (స్క్రీన్1) : ఎంసిఎ కంట్రీస్, **(స్క్రీన్2)** జవాన్ **శ్రీ వెంకటరమణ (ఎసి) :** 2కంట్రీస్ **వెంకటరామ (ఎసి) :** జుమాంజి, **శేఖర్ (ఎసి) (స్క్రీన్1 :** హలో, **స్క్రీన్ 2 :** ప్రోజెక్ట్-2, **రమా(ఎసి) :** ఒక్కక్షణం, **శ్రీగణపతి :** ఆక్సిజన్

రంపచోడవరం లలితా : ఎంసిఎ, **చింతూరు : ఓం నవయుగ టాకీస్** ఎంసిఎ, **రాజవొమ్మంగి : శ్రీవెంకటేశ్వర :** ఆక్సిజన్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఐ.పోలవరంలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి

ప్రజాశక్తి- ఐ.పోలవరం

సావిత్రిబాయిపూలే 187వ జయంతిని బుధవారం పాత ఇంజరం వడ్డిచెరువు మోడల్‌స్కూల్ ఆవరణలో యుటిఎఫ్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.అరుణకుమారి మాట్లాడారు. మహిళలందరూ సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు రేవు అప్పలస్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.జ్ఞానప్రసూన, కె.కల్యన, వి.శాస్త్రి, ఆర్.స్పందన, గంగాయమ్మ, అన్న పూర్ణ, వరలక్ష్మి, సోమలత, శ్రీదేవి, ధనలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు. కేసనకుర్రు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎస్‌టియు ఆధ్వర్యాన సావిత్రిబాయిపూలేకు కాంప్లెక్స్ చైర్మన్ సత్తిరాజు నివాళులర్పించారు. ఎస్‌టియు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్రావు పాల్గొన్నారు.

పి.గన్నవరం :. గన్నవరం యుటిఎఫ్ మండల శాఖ సహాధ్యక్షురాలు కె.జ్యోతి అధ్యక్షతన బుధవారం సావిత్రిబాయికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ సహ అధ్యక్షురాలు విజయ గౌరి జి.పద్మావతి పాల్గొన్నారు. జి.వరలక్ష్మిలను సన్మానించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి శివ రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, నవ్య దుర్గా జీవన్, మహిళలు పాల్గొన్నారు. పి.గన్నవరం జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొక్కిరి దామోదరం అధ్యక్షతన సావిత్రిబాయ్ పూలే జయంతిని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు డి.ఎ.ఎల్. కుమారిని శాలువాలతో సత్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయగౌరి

మామిడికుదురు : మహిళా వివక్ష, కుల అణచివేతలను అధిగమించి దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రాబాయిపూలే సేవలు చిరస్మరణీయమని జిల్లా కన్వీనర్ కుసుమ వినోద్ (బోస్) పేర్కొన్నారు. బిఎస్‌పి ఆధ్వర్యాన సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పే శ్రీను, తాడి రమేష్, తాడి రాంబాబు, కొంబత్తుల రమేష్, గెడ్డం రమేష్, గౌతమ్ పాల్గొన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యాన సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. మండలశాఖ ఉపాధ్యక్షురాలు ఎస్.నాగదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, సిహెచ్.కేశవరావు, సామాజిక కార్యకర్త ఆర్.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో టీచర్‌ను సత్కరిస్తూ...

కొత్తపేట : కొత్తపేట మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు సావిత్రిబయిపూలేకు పూలమాలవేసి నివాళులర్పించారు.

అమలాపురం : స్థానిక వడ్డిగూడెం బాలికల హాస్టల్‌లో సావిత్రీబాయ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ఐద్వా ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈమె స్త్రీవిద్యను ప్రోత్సహించేందుకు పాఠశాలను ప్రారంభించింది. స్త్రీ సమానత్వంకోసం ఆహర్నిశలూ కృషిచేశారు. హెచ్ఎం కోట రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురి మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు సావిత్రిబాయి పూలే వేషధారణతో నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి టి.నాగవరలక్ష్మీ, వెంకటలక్ష్మీ, పి.సునీత, కె.ప్రశాంతి, ఎస్ కృపానందం పి.వాసు పాల్గొన్నారు.

ముమ్మిడివరం : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక ఉద్యమకారి సావిత్రీబాయి పూలే అని ఒఎన్‌జిసి కోనసీమ పోరాటసమితి నాయకులు కుడిపూడి సూర్యనారాయణరావు అన్నారు. బుధవారం సావిత్రీబాయిపూలే 187వ జయంతి సందర్భంగా స్థానిక భవిత పునరావాస కేంద్రంలో విద్యార్థుల ఆధ్వర్యాన సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సక్కు ట్రస్టు ఆధ్వర్యాన విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వివిధ సామాజిక రంగాల్లో విశిష్ఠ ప్రతిభ కనబరిచిన పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సక్కు ట్రస్టు అధ్యక్షులు రెడ్డి గోపాలకృష్ణతోపాటు పలు ప్రజాస్వామికవాదులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అర్హులందరికీ రేషన్, పింఛన్లను అందించేందుకే జన్మభూమి-మాఊరు ముఖ్యోద్దేశమని అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేకాధికారి తేజేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలో రానేలంక, కొమానపల్లి పంచాయతీ పరిధిల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగర పంచాయతీ పరిధిలో 19, 20 వార్డుల్లో జన్మభూమి నిర్వహించి గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, తెల్లకార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతికుమారి, మండల ప్రత్యేకాధికారి బి.వి.నారాయణ, ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ వీర్రాజు, నగర పంచాయతీ కమిషనర్ రవివర్మ పాల్గొన్నారు.

అల్లవరం : ప్రజాసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని నియోజకవర్గ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మండలంలోని దేవగుప్త, సామంతకుర్రు గ్రామాల్లో సర్పంచ్‌ల బూల వెంకట రమణి లోక్‌నాథ్, చెదెల్ల రామకృష్ణ సుధాకర్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు 5వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. సామంతకుర్రులో అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయనే సమాచారం పోలీసులకు చేరడంతో ముందస్తు చర్యలుగా అల్లవరం ఎస్ఐ డి.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యాన భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా ఝాన్సీ లక్ష్మీ గౌరి, జెడ్‌పిటిసి వేగిరాజు వెంకట సత్య ప్రవీణ, ప్రత్యేక అధికారి ఎం.పాండే, ఎంపిడిఒ వి.శాంతామణి, తహశీల్దార్ వడ్డి సత్యవతి, ఎంపిటిసి సభ్యులు సాధనాల మాణిక్యం, ఎస్‌సి సెల్ జిలా ఉపాధ్యక్షులు సాధనాల వెంకట్రావు, సర్పంచ్‌లు మోకా బాలయోగి, తోలేటి నానాజీ, బళ్ల అబ్బాయి, చిట్టూరి శ్రీనివాస్, గుబ్బల నాగేశ్వరరావు, చింతా శ్రీను పాల్గొన్నారు.

ప్రసంగాలకే జన్మభూమి పరిమితం

ప్రజాశక్తి- ఐ పోలవరం

ప్రజలవద్దకే పాలన అంటూ టిడిపి ప్రభుత్వం బుధవారం గోగులంక, గుత్తినదీవి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి ప్రసంగాలకే పరిమితమైంది. ఆయా సర్పంచ్‌లు ఇసుకపట్ల లక్ష్మి, అంగాడ వెంకట సీతారాం అధ్యక్షతన సభను నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను చదవడమే లక్ష్యంగా పెట్టుకున్నారే తప్ప, శాఖల ద్వారా జరిగే పనులపై చర్చించలేదు. అన్ని పథకాలూ అందిస్తున్నామని చెప్పడమే తప్ప ఏ ఒక్కరికీ పథకాలు అందజేయలేదు. రేషన్‌కార్డులు, పింఛన్లు వచ్చాయని ఇద్దరు, ముగ్గురు పేర్లు చదివి బాండ్లు అందించారు. ప్రజాప్రతినిధుల గ్రామాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలూ కల్పించాలని రైతులు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీలతో పాటు వారికి అవసరమైన వ్యాపారాల నిమిత్తం రుణాలు పంపిణీ చేస్తామంటూ ప్రసంగాలతో జన్మభూమి కార్యక్రమం అయిపోయిందనిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త ఇందుకూరి కేసవ రామరాజు, జెడ్‌పిటిసి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, నీటి పంపిణీ సంఘ అధ్యక్షులు సాధనాల బాబూరావు, గుత్తినదీవి దేవస్థానం చైర్మన్ లంకలపల్లి మునిరాజు, ఎంపిటిసి సభ్యులు, టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు పడాల సాయిబాబు, సుంకర కొండలరావు, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి పి.కోటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి సంషీ, ఎంపిడిఒ కెసిహెచ్.అప్పారావు పాల్గొన్నారు.

గత సమస్యలకు పరిష్కారమేది..?

ప్రజాశక్తి - మామిడికుదురు

గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న సమస్యలకు పరిష్కారమేదని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం మామిడికుదురు, కొమరాడ, ఈదరాడ, పెదపట్నం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. పాత సమస్యలు మళ్లీ దరఖాస్తు చేసుకునే పరిస్థితులు నెలకున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎంపిపి మద్దాల సావిత్రి కృష్ణమూర్తి, జెడ్‌పిటిసి విత్తనాల మాణిక్యాలరావు, ఎంపిడిఒ రామ వివాజీ, తహశీల్దార్ చిన్నబాబు, వ్యవసాయ, విద్యా పశు సంవర్ధక ఐసిడిఎస్, పిహెచ్‌సి శాఖాధికారులు పాల్గొన్నారు.

పంట బోదె తూర ఎత్తుగా పెట్టారంటూ రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డు అడుగు భాగాన పెట్టిన పంట బోదె తూర ఎత్తుగా పెట్టడంతో సాగునీరు పూర్తిగా అందడం లేదని జన్మభూమి గ్రామ సభలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై నంగవరంలో బుధవారం జరిగిన గ్రామసభలో అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, ఆర్‌డిఒ బి.వి.రమణలతో రైతులు వినతిపత్రం ఇచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సిరిపల్లి, మునిపల్లి ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు నుంచి నంగవరం ఊరిలోకి వెళ్లే ప్రధాన పంచాయతీరాజ్ రోడ్డును సి.సి.రోడ్డుగా ఆధునీకరించేందుకు పనులు చేపట్టారు. ఇక్కడ ఆ వంతెన నిర్మించేందుకు రోడ్డుకు అడుగుభాగాన తూరలు ఏర్పాటు చేశారు. తూరలు ఏర్పాటు చేస్తున్నప్పుడే బోదె నీటి ప్రవాహానికి రెండు అడుగులు ఎత్తులో తూరను పెట్టడం పట్ల తాము అభ్యంతరం చెప్పామని రైతులు అంటున్నారు. తమ వాదనను వినిపించుకోకుండా తూరను ఎత్తుగా ఏర్పాటుచేయడంతో కిందకు నీరు సక్రమంగా దిగడంలేదని వారు వివరించారు. ఈ పంట బోదెపై ఆధారపడిన 350 ఎకరాలకు తాగునీరు ఇబ్బందులు తప్పవని నీటి సంఘ డైరెక్టర్ ఆకుల సత్యనారాయణతోపాటు రైతులు ఆకుల వెంకటేశ్వరరావు, పుల్లయ్యనాయుడు, జిన్నూరి ప్రసాద్, సూర్యనారాయణ, రామదాసు, దుర్గారావు, గుడుమోగుల సత్యనారాయణ, గంధం సత్యనారాయణ తదితర రైతులు ఎంఎల్‌ఎ ఆనందరావు, ఆర్‌డిఒ రమణలకు తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు రైతులకు హామీ ఇచ్చారు.



సమస్యను ఎంఎల్‌ఎ ఆనందరావుకు వివరిస్తున్న రైతులు.

సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అధికార ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేయడంలో విఫలం చెందిందని కొత్తపేట నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన బొబ్బర్లంకలో గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ గోళ్ల తేజోష్ను అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గృహాలకు ఒక్క రూపాయి బిల్లు చెల్లించకుండా రాష్ట్రం అప్పుల్లో కూరికిపోయిందంటూ కుంటుసాకులు చెబుతుందన్నారు. బీచ్ ఫెస్టివల్ పేరుతో కోట్లు దుర్వినియోగం చేసిన పాలకులకు పేదవాడి గోడు వినపడటం లేదన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే ఆరోపణలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

చంద్రబాబునాయుడు చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ అనేక ఆరోపణలు చేస్తుందని కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుదవారం ఆయన పేరవరంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎఎంసి చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ఎంపిపి వాకలపూడి వెంకట కృష్ణారావు, జెడ్‌పిటిసి మద్దూరి సుబ్బలక్ష్మి బంగారం, ఎంపిడిఒ ఝాన్సీ, ప్రత్యేక అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

12న బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు

ప్రజాశక్తి - అమలాపురం

22వ కోనసీమ ఇన్విటేషనల్ బీచ్ బాడీ బిల్డింగ్ 2018 పోటీలను మొట్టమొదటిసారిగా అసోసియేషన్, సముద్ర బీచర్ రిసార్ట్ వారి సంయుక్త ఆధ్వర్యాన సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తామని కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 6 విభాగాల్లో 55, 60, 65, 70, 75, పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈపోటీల్లో మిస్టర్ కోనసీమ విజేత, రన్నరప్, బెస్ట్ ఎక్స్‌పోజర్లకు నగదు బహుమతి అందజేయనున్నామని ఆయన వివరించారు.

తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పైప్‌లైన్ పగిలి మూడురోజులైనా మరమ్మతులు చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉప్పలగుప్తంలో ఎపిసిసి ఉపాధ్యక్షుడు ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు, కార్యదర్శి చీకట్ల అబ్బాయి, పార్టీ మండల అధ్యక్షుడు పండు సత్యనారాయణ, డిసిసి ఉపాధ్యక్షుడు దామిశెట్టి జయ మాట్లాడారు. డిసెంబర్ 31న చల్లపల్లి భారీ రక్షిత మంచినీటి ప్రాజెక్టు నుంచి వచ్చే ప్రధాన పైపులైన్ పగిలితే మూడు రోజులుగా ఎందుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రశ్నించారు. దీనివల్ల ఏడు గ్రామాల్లోని ప్రజలు తాగునీటి కోసం కటకటలాడుతున్నారని చెప్పారు. ప్రజలు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో అది శూన్యమన్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి త్వరితగతిన పైపులైన్‌కు మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.

మహర్లపై దాడికి ఆర్‌పిఐ ఖండన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహారాష్ట్రలోని పుణేలో చారిత్రాత్మక భీమా కోరేగావ్ పోరాటం ద్విశత వార్షికోత్సవ సందర్భంగా మతోన్మాద శక్తులు దళితులపై దాడిని ఆర్‌పిఐ జిల్లాకార్యదర్శి చీకురుమిల్లి శ్రీనివాస్ ఖడించారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ ఆవరణలో దేవరపల్లి ఏడుకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. మహారాష్ట్రలో 1817లో బ్రాహ్మణ పీష్వాల నియంత్రత్వ పాలనపై విసుగుచెందిన మహాసైన్యం 25 వేల బ్రాహ్మణ పీష్వాల సైన్యాన్ని 500 మంది సైన్యం గల మహర్ సైన్యం ఓడించడం భారత దేశ నిమ్నజాతుల పౌరుషానికి నిదర్శనమన్నారు. 200 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంలో జనవరి 1న విజయోత్సవాలు జరుపుకుంటున్న మహార్లపై దాడిచేసి ఒకరి మృతికి కారకులైన మతతత్వ శక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాము రాజేంద్రప్రసాద్, దోనిపాటి ఆంజనేయులు, వి.చక్రవర్తి, ఎంపి.ప్రసాద్, నలమాటి శివ, వడ్డి నాశ్వరరావు, చైతన్యకుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
తూర్పు గోదావరి
గురువారం 4 జనవరి 2018

అద్భుతం సి(సు)ద్ధార్థ కళ



శిల్పాలు చెక్కుతూ ప్రతిభను చాటుతున్న విద్యార్థి

ప్రతిభ

ప్రజాశక్తి - కొత్తపేట

శిలలపై నాడు శిల్పాలు చెక్కారు. అదే స్ఫూర్తితో నేడు సుద్దపై శిల్పాలు చెక్కుతూ అద్భుత ప్రతిభను కనబరుస్తున్నాడు సిద్ధార్థ. సుద్దముక్కలపై దేవతామూర్తులు, జాతీయ నాయకులు, పశుసంపదల ఇలా దేనికైనా సజీవ రూపం ఉట్టిపడేలా అద్భుత ప్రతిభను కనబరుస్తూ చిన్న వయస్సులోనే అందరి మన్ననలు పొందుతున్నాడు.



సిద్ధార్థ

కొత్తపేట మండలం వానపల్లి శివారు సత్యాలవారిపేటకు చెందిన బూసి బాలకృష్ణ, నానికుమారి దంపతుల కుమారుడు లక్ష్మీసిద్ధార్థ కొత్తపేట ప్రియదర్శిని బాలవిహార్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. సిద్ధార్థ తల్లి నానికుమారి అదే విద్యాసంస్థలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్నారు. పువ్వు



పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు విద్యార్థి దశలోనే శిల్పకళలో ప్రావీణ్యత కనపరుస్తున్నాడు సిద్ధార్థ. మట్టి బొమ్మలపై వినాయక విగ్రహాలు, సుద్ధ ముక్కలపై వెంకటేశ్వరుడు, కృష్ణుడు, ఏసుక్రీస్తు శిలువ ఇలా అన్ని రకాల వస్తువులనూ తీర్చిదిద్దడంలో సిద్ధార్థ అద్భుత ప్రతిభ కనపరుస్తున్నాడు. చిన్నతనంలోనే మంచి దస్తూరితో ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను ఆకర్షించేవాడు. తర్వాత చిత్రలేఖనంలో ప్రావీణ్యతతో గురువులు దృష్టిలో పడ్డాడు. సిద్ధార్థలో ఉన్న ప్రతిభను అతని తల్లి నానికుమారి గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించింది. దీంతో ఇంతింతై వటుడింతైనట్లుగా సిద్ధార్థ సుద్దముక్కలను శిల్పాలుగా మార్చడం మొదలుపెట్టాడు. మహాత్మాగాంధీ, భారతరత్న అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, అంబేద్కర్, వివేకానందుడు, వినాయకుడు, వెంకటేశ్వరస్వామి, కృష్ణుడు, శిలువ, ఈఫిల్ టవర్, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ తదితర ఆకృతులను సుద్దముక్కలపై మలిచాడు. పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పి రాజ్‌కుమార్ వడయార్ సిద్ధార్థ వేసిన సుద్దబొమ్మలను చూసి సిద్ధార్థలో భావి శిల్పి దాగి ఉన్నాడని కితాబిచ్చారు. సిద్ధార్థ భవిష్యత్‌లో మంచి శిల్పిగా గుర్తింపు పొందుతాడని, శిల్ప కళలోని మెళకువలను తనకు నేర్పుతానని రాజ్‌కుమార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరుగుతున్న చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికి తీసి భావ భారతానికి గొప్ప శిల్పులను అందించాల్సిన భాధ్యతను ప్రభుత్వం, ప్రతిభావంతులు గుర్తించాల్సి ఉందని ఆయన అన్నారు.



సుద్ద శిల్పాలను పరిశీలిస్తున్న వడయార్



సుద్దముక్కపై సిద్ధార్థ చెక్కిన శిల్పాలు



సిద్ధార్థను సత్కరిస్తున్న ప్రముఖులు

సమస్యల (బ)స్టాండ్

మౌలిక వసతులు లేక ప్రయాణికుల ఇబ్బందులు

ట్రాఫిక్ సమస్యలతో సతమతం

ప్రజాశక్తి - జగ్గంపేట

మైదాన, ఏజెన్సీ, మెట్ట ప్రాంతాలకు ప్రధాన కూడలి జగ్గంపేట. ప్రతిరోజూ మైదానప్రాంతాలు, మెట్ట, ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రయాణికులు జగ్గంపేట గుండానే ప్రయాణిస్తుంటారు. ఏజెన్సీ, మెట్ట ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు జగ్గంపేటలోని పాఠశాలలు, కళాశాలలకు ప్రతిరోజూ బస్సులపై వస్తుంటారు. వ్యాపారలావాదేవీల నిమిత్తం ఎందరో వ్యాపారులు గోకవరం, ఏలేశ్వరం తదితర ప్రాంతాల నుంచి ఇక్కడి వస్తుంటారు. వీరందరూ ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే జగ్గంపేట బస్టాండ్‌కు రావాల్సిందే. ఇంతటి ప్రాముఖ్యత గల ఈ బస్టాండ్ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దీనిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

తాగునీటికీ కరువే..

బస్టాండ్‌లో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినా ఇక్కడ నీటిని తాగేందుకు ప్రయాణికులు ఎవరూ ఇష్టపడట్లేదు. కారణం పరిశుభ్రత పాటించకపోవడం. కొన్ని కొళాయిల ట్యాప్‌లు కూడా సరిగా లేవు. కొన్ని అసలు పనిచేయట్లేదు. కుళాయిల వద్ద తీవ్ర అపరిశుభ్రవాతావరణం నెలకొంది. దీంతో ప్రయాణికులు వాటర్ ప్యాకెట్లను కొనుగోలు చేసుకుని తాగాల్సిన పరిస్థితి.అసలు పారిశుధ్య నిర్వహణ సరిగా ఉండట్లేదని ప్రయాణికులు చెబుతున్నారు.

మరుగుదొడ్ల పేరుకుపోయిన అపారిశుధ్యం

బస్టాండ్‌ను అనుకుని మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ శానిటేషన్‌ను మరిచారు. సెప్టిక్ ట్యాంకుల నీరు బయటకు ఉబికి వస్తుంది. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసనను వెదజల్లుతోంది. దీంతో ప్రయాణికులు బస్టాండ్‌లో ఉండాలంటేనే బెంబేలెత్తుతున్నారు. కొంత మంది రోడ్డుపైకి వచ్చి బస్సులను ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్ల నుంచి వస్తున్న నీటితో బస్టాండ్ ముందు భాగం ఎప్పుడూ మురుగుతోనే దర్శనమిస్తుంది. ఇక్కడ పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్‌ను చల్లి చేతులు దులిపేసుకుంటున్నారు.



మరుగుదొడ్ల వద్ద పేరుకుపోయిన మురుగునీరు



మరుగుదొడ్ల వద్ద వృథాగా పోతున్న నీరు

ఆకతాయిలతో ఇబ్బందులు



బస్టాండ్‌ను కేంద్రంగా చేసుకుని కొంత మంది ఆకతాయిలు ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆకతాయిలు ఇక్కడ చేరి మహిళలు, బాలికలను ఆటపట్టిస్తున్నారు. కేకలు వేసుకుంటూ గోల చేస్తున్నారు. వీరి వికృత చేష్టలకు కొంత మంది బస్టాండ్‌లోకి రావాలంటనే బెంబేలెత్తుతున్నారు.

కూర్చొనేందుకూ కష్టాలే

వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు బస్టాండ్‌లో విశ్రాంతి తీసుకునేందుకు సైతం ఇక్కడ సరైన వసతులులేవు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా కుర్చీలు, బెంచీలు లేకపోవడంతో చాలా మంది నిల్చొనే ఉండాల్సి వస్తుంది. కొన్ని సమయాల్లో గంట నుంచి 2 గంటల వరకూ నిల్చొనే ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. బెంచీలు సరిపోకపోవడంతో పాతబడిన బస్సుల్లో సీట్లను ఇక్కడ కూర్చొనేందుకు వేశారు. వాటిలో కూడా కొన్ని చిరిగిపోవడంతో కూర్చొనే వీలుండట్లేదు. అంతేకాకుండా బస్టాండ్‌లో ఫ్యాన్లు గాని, పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలు గాని లేవు. దీంతో రాత్రివేళల్లో బస్టాండ్‌లో అంధకారం నెలకొంటుంది.

గోతులమయంగా ప్రాంగణం

బస్టాండ్ ప్రాంగణం మొత్తం శిథిలమైంది. పెద్దపెద్ద గోతులతో దర్శనమిస్తుంది. రహదారి నుంచి బస్టాండ్‌లోకి ప్రవేశించే రోడ్డు, అలాగే బస్టాండ్ నుంచి రహదారిపైకి వెళ్లే రోడ్లు సైతం పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రాంగణం సైతం పిచ్చిమొక్కలతో దర్శనమిస్తుంది. వర్షం వస్తే బస్టాండ్ పరిస్థితి మరింత దయణీయంగా మారుతుంది. గుంతల్లో నీరుచేరి రోజులతరబడి నిలిచిపోతుంది. చిన్నపాటి చినుకుకే బస్టాండ్ మొత్తం బురదతో నిండిపోతుంది. ఈ సమయంలో అసలు బస్టాండ్‌లో అడుగుపెట్టే పరిస్థితే ఉండట్లేదని స్థానికులు చెబుతున్నారు.

ట్రాఫిక్ కష్టాలు

జగ్గంపేట బస్టాండ్ ప్రధాన కూడలి చెంత ఉంది. ఉన్నత పాఠశాలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు బస్టాండ్‌ను అనుకుని ఉన్నాయి. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు ఇక్కడికి వస్తుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు, ప్రయాణికులతో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఈ సమయంలో బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ సందర్భాల్లో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఫ్లైఓవర్‌కూడా దీని చెంతనే ఉండటంతో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తుంది. అంతేకాకుండా ఆటోలను సైతం ఇక్కడే నిలపడం వల్ల కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



బస్టాండ్‌లో శిథిలమైన రోడ్డు

మౌలిక వసతులు కల్పించాలి



ప్రతిరోజూ నేను ఈ బస్టాండ్‌కు వస్తుంటాను. ఇక్కడ కనీస వసతులు లేవు. కొన్ని సందర్భాల్లో కూర్చొనేందుకు కూడా వీలుండట్లేదు. తాగునీరు కలుషితంగా ఉంది. ఈ నీటిని తాగాలంటేనే భయమేస్తుంది. దప్పిక వేస్తే బయటకు వెళ్లి వాటర్‌ప్యాకెట్ కొనుక్కోవలసిందే.

లింగం విష్ణు, కాండ్రేగుల

శానిటేషన్‌ను మెరుగుపర్చాలి



బస్టాండ్‌లో శానిటేషన్ నిర్వహణ సరిగా ఉండట్లేదు. మరుగుదొడ్ల వద్ద పరిస్థితి మరీదారుణంగా ఉంటుంది. ఇక్కడ తీవ్ర దుర్వాసన వస్తుంది. కొళాయిల వద్దకూడా పరిశుభ్రత కరువైంది.

దంట నాగు, జె. కొత్తూరు

ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి



బస్టాండ్‌లో విశ్రాంతి తీసుకునేవారి కోసం ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని వెంటనే ఈ చర్యలు తీసుకోవాలి. లేకుండా ప్రయాణికులు ఉక్కపోతతో అల్లాడుతారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రాత్రివేళల్లో దోమలు ఎక్కువగా ఉంటున్నాయి. వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి.

కట్టమూరు బంగారం, కృష్ణాపురం

ఉద్యమాలకు ఊపిరి

పోలవరం నిర్వాసితుల కోసం ఉద్యమించిన సిపిఎం

పురుషోత్తపట్నం రైతుల మిలిటెంట్ పోరాటాలు

మన్యంలో విద్య ఉపాధి కోసం ఆందోళనలు

స్కీమ్‌వర్కర్లు, ట్రాన్స్‌పోర్ట్ రవాణా కార్మికుల నిరసనలు

ఐద్వా నాయకత్వంలో మద్యం పోరాటాలు

పారిశ్రామిక రంగాల్లో మార్మోగిన కార్మికుల నిరసనలు



విలీన మండలాల బంద్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మిడియం బాబూరావు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

మూడేళ్లలో జిల్లావ్యాప్తంగా సిపిఎం అనేక ప్రజాపోరాటాలు చేపట్టింది. అనేక ప్రజా పోరాటాలకూ మద్దతుగా నిలిచింది. పోలవరం నిర్వాసితులు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల బాధిత రైతులకు అండగా నిలిచి అనేక పోరాటాలు చేపట్టింది. మన్యంలో విద్య, ఉపాధి, వైద్యం కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు చేసింది. స్కీమ్‌వర్కర్లు, ట్రాన్స్‌పోర్టు రవాణా కార్మికుల ఆందోళనకు మద్దతుగా నిలిచింది. పేపరుమిల్లు, హార్లిక్స్ ఫ్యాక్టరీలతోపాటు పారిశ్రామికరంగాల్లో కార్మికులను చైతన్యపర్చి ఐక్య పోరాటాలు నిర్వహించింది.

పోలవరం నిర్వాసితుల కోసం...



పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ప్రజాసంఘాలు, సిపిఎం ప్రజాప్రతినిధులు వివిధ రూపాల్లో ఆందోళనలు, పోరాటాలు చేశారు. ముంపు మండలాల్లో ఉన్న సిపిఎం ప్రజాప్రతినిధులతో 36 గంటల దీక్షను చింతూరు ఐటిడిఎ వద్ద నిర్వహించారు. నాలుగు మండలాల కార్యాలయాల వద్ద నిర్వాసితుల సమస్యలపై ధర్నాలు జరిగాయి. ఎటపాకలో భూముల సర్వేకు వచ్చిన అధికారులను అడ్డగించి వారంరోజులపాటు నిరసన దీక్షలు నిర్వహించారు. సిపిఐ, తెలుగుదేశాన్ని కలుపుకుని ఎటపాక మండలంలో నిరాహారదీక్షలను ప్రారంభించింది. అనంతరం నిర్వాసితుల సంఘం పేరుతో తోటపల్లి కేంద్రంగా దాదాపు 50 రోజులు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలనూ కదిలించడానికి దీక్షలు ఉపయోగపడ్డాయి. తోటపల్లి తర్వాత నాలుగు మండలాల్లో 2016 నవంబర్ 4 నుంచి 28 వరకూ 25 రోజులపాటు సిపిఎం ఆధ్వర్యాన 235 గ్రామాల్లో పాదయాత్రలు జరిగాయి. 187 గ్రామాల్లో సభలు జరిగాయి. చింతూరులో జరిగిన ప్రదర్శన, బహిరంగ సభకు దాదాపు 10 వేల మంది హాజరయ్యారు. ఈ సభకు పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్, రాష్ట్ర కార్యదర్శి మధు, రాష్ట్ర నాయకులందరూ హాజరయ్యారు. ఈ యాత్ర నాలుగు మండలాల్లో పార్టీ శ్రేణులను ఉత్సాహపర్చేందుకు ఇతర పార్టీల్లోనూ నిర్వాసితుల సమస్యలపై సిపిఎం ఛాంపియన్ చేస్తుందనే వాతావరణం తీసుకొచ్చింది. నిర్వాసితుల పోరాటం కొనసాగింపులో భాగంగా రోడ్ల దిగ్బంధనం నిర్వహించారు. చింతూరు నుంచి చట్టీ హైవే వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 5 గంటలపాటు హైవేపై బైఠాయించి ప్రభుత్వానికి దడపుట్టించారు. అధికారులు కదిలొచ్చి నిర్వాసితుల సమస్యలపై అవగాహన మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీఇవ్వక తప్పలేదు. దాదాపు మూడున్నర వేలమంది పాల్గొన్న ఈ ఆందోళనలో ఇతర పార్టీల వెనుక ఉన్న గిరిజనేతర రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిర్వాసితుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్పష్టమైన హామీ రాకపోవడంతో ఆగస్టు 19న విలీన మండలాల బంద్‌కు సిపిఎం పిలుపునిచ్చింది. అన్ని పార్టీలూ సహకరించి బంద్‌లో పాల్గొన్నాయి. ఎప్పుడూలేనివిధంగా బంద్ జరిగింది. నిర్వాసితుల సమస్యలపై పది రకాల కరపత్రాలు, ఆరురకాల పోస్టర్లు, రెండు రకాల బుక్‌లెట్స్ విస్తృతంగా పార్టీ తీసుకెళ్లింది. నిర్వాసితుల సమస్యలపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి మధు ప్రత్యక్షంగా నాలుగు మండలాల్లోని నాలుగు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖాస్త్రం సంధించారు.



2016 నవంబర్‌లో నిర్వహించిన ముగింపు పాదయాత్ర సభలో పాల్గొన్న బృందాకరత్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు, బద్రాచలం ఎంఎల్‌ఎ సున్నం రాజయ్య, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, సిపిఎం రాజమహేంద్రవరం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ (ఫైల్‌ఫొటో)

ఏజెన్సీ విద్య, ఉపాధిపై అలుపెరుగని పోరాటం

మన్యంలో విద్య, వైద్యం, ఉపాధిపై సిపిఎం అలుపెరగని పోరాటం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం విలీన మండలాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తెలంగాణ వెళ్లిపోవడంతో ఖాళీలన్నీ భర్తీ చేయాలని వివిధ రూపాల్లో సిపిఎం, ప్రజాసంఘాలు ఆందోళన నిర్వహించాయి. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మధుతో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, వామపక్ష పార్టీల నాయకులతో సంయుక్తంగా సిపిఎం పర్యటనలు నిర్వహించింది. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యార్థులు విద్య, ఉపాధి, గిరిజన యూనివర్సిటీ డిమాండ్‌తో ఏజెన్సీ 11 మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. గిరిజన యూనివర్సిటీ కోసం ఏజెన్సీ బంద్ జరిగింది. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన ఏజెన్సీ 11 మండలాల్లో రెండు సైకిల్‌యాత్రలు నిర్వహించారు. సైకిల్‌యాత్రలో వచ్చిన సమస్యలపై ఐటిడిఎ వద్ద ఆందోళన నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఏజెన్సీ యువజన సంఘం ఆధ్వర్యాన 2017లో నెలరోజుల పాటు విద్యా, ఉపాధి డిమాండ్‌పై పెద్ద పోరాటకార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రాల్లో సదస్సులు, ఐటిడిఎ కేంద్రాల్లో 14 రోజులు రిలే నిరాహారదీక్షలు, మండలాల్లో ధర్నాలు, ముగింపుగా చింతూరు, రంపచోడవరం ఐటిడిఎల ముట్టడి నిర్వహించారు. రంపచోడవరంలో మంత్రి నక్కా ఆనందబాబుని విద్యార్థులు అడ్డుకున్నారు. ఈ పోరాటం ఫలితంగా రంపచోడవరంలో ఆశ్రమం పాఠశాలలో ఎఎన్ఎంలు, కాలేజీల్లో లెక్చరర్లను ప్రభుత్వం భర్తీ చేసింది. మినరల్ వాటర్ ఫిల్టర్లను ఏర్పాటుచేసింది. ఇది ఎస్‌ఎఫ్‌ఐకి మంచి ఇమేజ్‌ను తీసుకొచ్చింది. మైదానప్రాంతం నుంచి తీసుకొచ్చిన టీచర్లను తక్షణం రిలీవ్ చేయాలని, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సిని ప్రకటించాలని ఉపాధ్యాయులు వివిధ మండలాల్లో ధర్నాలు, ఐటిడిఎ ముందు ఆందోళన, కలెక్టరేట్ వద్ద ముట్టడి నిర్వహించారు. మన్యంలోనే కాకుండా మైదాన ప్రాంతాల్లోనూ విద్య, ఉపాధి, వైద్యం కోసం నిరంతరం పోరాటాలు జరుగుతున్నాయి.

మన్యంలో మెడికల్ క్యాంపులు

మన్యంలో గిరిజనులు సెరిబ్రల్ మలేరియా, కాళ్లవాపు వ్యాధులబారిన పడి మృత్యువాత పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. వీరికి మేలైన వైద్యం అందించడంలో ఘోరంగా విఫలమైంది. ఈ నేపథ్యంలో చింతూరులో సిపిఎం కార్యాలయంలో 2015లో నెలరోజుల పాటు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నెల్లూరు ప్రజా వైద్యశాల డాక్టర్లు, జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి జనవిజ్ఞాన వేదిక డాక్టర్లు గిరిజనులకు సేవలందించారు. రాష్ట్రకేంద్రం, మెడికల్ రిప్స్ మందులు అందించారు. 2017లో మరో 15 రోజుల పాటు ఇదేతరహా వైద్యశిబిరం నిర్వహించారు. ఎటపాక మండలంలో నందిగావం, లక్ష్మీపురం, గుండాల కాలనీల్లో మెడికల్ క్యాంపులు జరిగాయి. మారేడుమిల్లి మండలం చాపరాయిలో విషజ్వరాల బారినపడి 14 మంది గిరిజనులు చనిపోయిన సందర్భంలో పాతకోట కేంద్రంగా ఐదురోజుల పాటు మెడికల్ క్యాంప్ నిర్వహించారు.. రంపచోడవరం డివిజన్‌లో ప్రతిఏటా ఎల్ఐసి సహకారంతో ఒక్కొక్క గ్రామంలో మెడికల్ క్యాంప్ జరుగుతోంది.

పురుషోత్తపట్నం రైతుల మిలిటెంట్ పోరాటం

సీతానగరం మండలం పురుషోత్తపట్నం కేంద్రంగా ప్రభుత్వం పోలవరం ఎడమకాల్వపై ఎత్తిపోతల పథకం ప్రారంభించింది. ఈ పేరుతో ఐదుగ్రామాల్లో 400 ఎకరాలు మూడుపంటలు పండే సాగుభూములను బలవంతంగా సేకరించే పనిచేపట్టింది. ఈ ప్రాంతమంతా 40 ఏళ్లుగా తెలుగుదేశానికి బలమైన పునాది కలిగిన ప్రాంతం. 2017 జనవరి నుంచి అక్టోబర్ వరకూ దపదపాలుగా రైతులు గ్రామసభలను అడ్డుకున్నారు. పంప్‌హౌస్ పనులను అడ్డుకోవడం, భూములు బలవంతంగా దున్నిన సందర్భంలో పొక్లెయిన్‌లకు అడ్డంపడడం ఇలాంటి మిలిటెంట్ రూపాల్లో పోరాటాలు నిర్వహించారు. సిపిఎం ప్రారంభంలోనే జోక్యం చేసుకుని వారందరినీ ఐక్యంచేసి పోరాటం నడిపింది. చివరికి 500 మంది పోలీసులను మోహరించి గ్రామాల్లో నిర్బంధం పెట్టి పంప్‌హౌస్‌కు అవసరమైన భూమిని బలవంతంగా ప్రభుత్వం దున్నేసింది. రైతులతో పాటు సిపిఎం నాయకులను ఐదుసార్లు అరెస్టులు చేసింది. 19 మంది రైతులపై క్రిమినల్ కేసులు పెట్టింది. ఎకరాకి రూ.17 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రైతుల పోరాటం కారణంగా దానిని రూ.28 లక్షలకు చేసింది. ఇంకా కొంతమంది రైతులు తమకు చట్టప్రకారం రావాల్సిన హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఈ పోరాటం ద్వారా రైతుల్లో పార్టీకి పరిచయాలు వచ్చాయని సిపిఎం చెబుతోంది. సిపిఎం నికరంగా నిలబడిందనే సానుకూలత ఏర్పడిందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ చెబుతున్నారు.

స్కీమ్ వర్కర్ల పోరాటాలకు మద్దతు

చింతూరు, రంపచోడవరం రాజమహేంద్రవరంలో అంగన్‌వాడీకేంద్రాల విలీనానికి వ్యతిరేకంగా, వర్కర్ల డబ్బులను సిడిపిఒ కాజేశారని, మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్రకు అప్పగించడానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిచాయి. ఈ ఉద్యమాలకు సిపిఎం మద్దతు ప్రకటించి వారిని ముందుండి నడిపించింది. కూనవరంలో 15రోజుల పాటు పెద్ద ఆందోళన జరిగింది. రంపచోడవరంలో 15రోజుల పాటు ఐటిడిఎ ముట్టడి, రిలే నిరాహారదీక్షలు జరిగాయి. రాజమహేంద్రవరంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ ముట్టడి, రిలే నిరాహారదీక్షలు జరిగాయి. అధికారుల హామీతో తాత్కాలికంగా ఈ ఉద్యమాలు ఆగాయి.

ట్రాన్స్‌పోర్ట్ రవాణా కార్మికుల పోరాటం

కేంద్రం ప్రభుత్వం రవాణారంగంలో పెంచిన ఫీజుల భారానికి వ్యతిరేకంగా నాలుగు నెలలు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో భాగంగా జిల్లాలో రాజమహేంద్రవరంతో పాటు చింతూరు, రంపచోడవరంలో ఆందోళనలు జరిగాయి. చింతూరులో రెండు మండలాల్లో ఆటోకమిటీలు ఏర్పడడానికి మిగిలిన మండలాల్లో పరిచయాలకు రాజమహేంద్రవరంలో లారీ మినీగూడ్స్‌లో కార్మికులతో సంబంధాలు ఏర్పడడానికి ఉపయోగపడ్డాయని పార్టీ చెబుతోంది.

పారిశ్రామిక రంగాల్లో పోరాటం

మూడేళ్లలో హార్లిక్స్, పేపర్‌మిల్లు, జిఎంఆర్ ఫ్యాక్టరీల్లో కాంట్రాక్టు కార్మికుల పోరాటాలు జరిగాయి. పేపర్‌మిల్లులో 33 మంది అన్ని సంఘాల నాయకులనూ తొలగించారు. దీనికి వ్యతిరేకంగా నెలరోజుల సమ్మె జరిగింది. కాంట్రాక్టు కార్మికులకు జీతభత్యాలు, ఇతర సౌకర్యాల నిమిత్తం 2016లో ఒకసారి 2017లో ఒకసారి రెండుసార్లు పెద్దపోరాటం జరిగింది. 2 వేల మంది కార్మికులు ఐదు రోజుల పాటు పరిశ్రమలోపలే బైఠాయించి పోరాటం చేశారు. కొన్ని డిమాండ్ల పరిష్కారంతో తాత్కాలికంగా ఒప్పందం కుదుర్చుకుని సమ్మె విరమించారు. ఈ పోరాటాల సందర్భంగా అన్ని యూనియన్లూ అధికార పార్టీతో అంటకాగే పద్ధతులను అవలంబించాయి. సిఐటియు ఈ వైఖరిని వ్యతిరేకించింది. చివరికి ఎన్నికల్లో సిఐటియు మినహా, మిగిలిన అన్ని సంఘాలూ అధికార పార్టీ సంఘాలకు మద్దతిచ్చాయి. చివరి సమయంలో ఐఎన్‌టియుసి సిఐటియుకి మద్దతు ప్రకటించింది. ఎన్నికల బరిలో ఎనిమిది యూనియన్లు ఒక్క పక్కన ఉన్నా సిఐటియు మంచి ఓట్లు సాధించింది. హార్లిక్స్‌లో 150 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని పరిశ్రమలోపలే ఐదురోజులు పాటు మెరుపు సమ్మె చేశారు. హెచ్‌ఆర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్మికుల పోరాటంతో యాజమాన్యం వారిలో సగం మందిని బదిలీలుగా తీసుకొనేందుకు అంగీకరించింది. సిఐటియు ఈ పోరాటానికి నాయకత్వం వహించింది. జిఎంఆర్‌లో కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం అక్రమంగా తొలగించింది. ఈ పోరాటంలో స్థానికంగా ఉన్నటువంటి తెలుగుదేశం, వైసిపిలు జోక్యం చేసుకోవడంతో సరైన పద్ధతులు నడవలేదు. కొంతమందిని తొలగించి కొంతమందిని లోపలికి తీసుకున్నారు. ఈ సందర్భంగా 30 మంది కార్మికులపై కేసులు పెట్టి సెంట్రల్ జైల్‌కు పంపారు.

మద్యంపై మహిళల పోరుబాట

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు వ్యతిరేకంగా కడియం మండలంలో ఐదు కేంద్రాల్లో, రాజమహేంద్రవరం నగరంలో మూడుకేంద్రాల్లో మహిళలు పోరాడారు. ఈ పోరాటాలకు ఐద్వా అండగా నిలిచింది. దాదాపు నెలరోజుల పాటు ఈ కేంద్రాల్లో పోరాటాలు జరిగాయి. అరెస్టులు, మహిళలను బెదిరించడం లాంటి పద్ధతులు జరిగాయి. అయినప్పటికీ మహిళలు ధైర్యంగా ఐద్వా ఆధ్వర్యాన పోరాడారు. పోరాడుతూనే ఉన్నారు.

దీక్షాశిబిరం ధ్వంసం

పోలీసులకు బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక 44, 47వ డివిజన్‌లోని ఇందిరాసత్యనగర్‌వాసులు 22 రోజులుగా కొనసాగిస్తున్న రిలేనిరాహారదీక్షా శిబిరాన్ని మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి పరరయ్యారు. శిబిరంగా వేసిన షామియానాను చించివేయడంతో పాటుగా ఫ్లెక్లీలను ధ్వంసం చేశారు. దీనిపై బాధితులు బుధవారం త్రీటౌన్‌పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బిసి సంక్షేమసంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కొల్లివెలసి హారిక, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఎన్‌వి.శ్రీనివాస్, లోక్‌సత్తా నాయకుడు ఎంవి.రాజగోపాల్, సామాజికవేత్త దేశిరెడ్డి బలరామనాయుడు తదితరుల ఆధ్వర్యంలో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - సీతానగరం

బాల్య వివాహాలను అరికట్టేందుకు, వితంతు వివాహాల పునరుద్ధరణకు పోరాటం జరిపి మహిళాభ్యుదయానికి కృషి చేసి పాఠశాలను ప్రారంభించిన ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని తహశీల్దార్ చంద్రశేఖరరావు అన్నారు. కాటవరం సంజీవయ్య నగర్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహి ంచారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ కామ్రేడ్ ఆర్‌పి దేవవాణి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంఇఒ స్వామినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులు కెఎం.వసంతకుమారిని, వైవివి.సత్యవతిని, రాజ్యలక్ష్మిని, కె.హైమావతిని, విఎ.కృష్ణక ుమారిని, యు.మాధవిని సత్కరించి మెమోంటోలు అందించారు.

రాజమహేంద్రవరం : బిసి ప్రజా సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి స్థానిక పుష్కరఘాట్‌లో బుధవారం నిర్వహించారు. సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి వాసు, బిసి ప్రజాస ంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మేరపురెడ్డి రామకృష్ణ, యువ జనవిభాగం అధ్యక్షులు మహ్మద్‌ఖాసిం, ఉపాధ్యక్షులు ఆర్.వ ంధువరప్రసాద్, నగర యువజన అధ్యక్షులు లచ్చిరెడ్డి సురేష్, నగర ఉపాధ్యక్షులు పిలాడి రాజేష్‌బాబు, మహిళా అధ్యక్షురాలు పతివాడ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు పడాల అనంతలక్ష్మి, కార్యదర్శులు పల్లి అచ్యుతానంద్, మహ్మద్‌గౌస్ జానీ, మహిళా కార్యదర్శి కర్రి రమణమ్మ, పనస కృష్ణదేవి పాల్గొన్నారు.

గణేష్‌చౌక్‌లో ఉన్న బిసి బాలికల వసతి గృహంలో జరిగిన జయంతోత్సవం కార్యక్రమానికి నయనాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రిబాయిపూలే జీవిత చరిత్ర లఘుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కారక్రమంలో మూల్‌నివాసీసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నయనాల కృష్ణారావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పి.కోమలి, బుద్ధరాము, మూల్ నివాసీ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్గాని చంటిబాబు, ఆర్‌డిబి సూపరింటెండెంట్ కొంకి రమేష్ పాల్గొన్నారు. నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్గాని నాగేశ్వరరావు, మార్గాని రామకృష్ణగౌడ్, నగర బిసి సంఘం ప్రధాన కార్యదర్శి గోవిందరావు, గోలి రవి పాల్గొన్నారు.

వంగలపూడిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

ప్రజాశక్తి - సీతానగరం

వంగలపూడి పంచాయతీ పరిధిలో పంచాయతీ ఎన్‌ఆర్‌ఇజిఎస్ 10:90 నిష్పత్తిలో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామని సర్పంచ్ గద్దే సురేష్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రూ.9లక్షల వ్యయంతో నాలుగు గదులతో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి 5 కిలోమీటర్ల మేర రూ.10లక్షల వ్యయంతో ప్రతిపాదించామని తెలిపారు.

ట్రాఫిక్ ఇబ్బందుల్లో రైతుబజార్

వై.జంక్షన్ వద్ద నూతన రైతుబజార్ నిర్మాణం
అధికారుల నిర్లక్ష్యంతో తరలించని వైనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం అర్బన్

రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కాలేజ్ గేటు ఎదురుగా ప్రధాన రహదారి పక్కన ఉన్న రైతుబజార్ వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రైతుబజార్‌కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వస్తున్న వినియోగదారులు పోలీసు సిబ్బందితో మాటలు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఖాళీ స్థలం లేకపోవడంతో వాహనాలను రైతుబజార్ ఎదుట పార్కింగ్ చేసి కొనుగోలు దారులు రైతు బజార్‌లోకి వెళ్తున్నారు. అన్నిఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఈ సమస్యకు పరిష్కారంగా వై.జంక్షన్ సమీపంలో కొత్తగా నిర్మించిన రైతుబజార్‌లో విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో నెల రోజులుగా ఖాళీగా ఉంటోంది. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్ట్సుకాలేజ్ రైతుబజార్‌ను తరలించేందుకు వీలుగా వై.జంక్షన్ సమీపంలోని ఖాళీ స్థలంలో రూ. 25 లక్షలతో నగరపాలక సంస్థ కొత్త రైతు బజార్‌ను నిర్మించింది. దీనికి విద్యుత్తు సౌకర్యం మాత్రం కల్పించలేదు. గతేడాది నవంబరు 27న ఈ రైతుబజార్‌ను ప్రారంభించినా, ఆర్ట్స్ కాలేజ్ రైతుబజార్ తరలింపు మాత్రం సాధ్యం కాలేదు. 2003 పుష్కరాల సందర్భంగా ఆర్ట్సుకాలేజ్ వద్ద రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. కంబాలచెరువు-లాలాచెరువు ప్రధాన రహదారిని అనుకుని ఉన్న ఈ రైతుబజార్ వద్ద వాహనాలు నిలిపేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల ఈ రైతుబజార్‌ను తరలించేందుకు అధికారులు ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారు. సమీపంలో తగిన స్థలం అందుబాటులో లేకపోవడంతో సాధ్యం కాలేదు.



వై.జంక్షన్ వద్ద నిర్మించిన రైతుబజార్

2015 పుష్కరాల్లో తరలించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో వై.జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణంచించారు. నగరపాలక సంస్థ ఆధ్యర్యంలో కొత్త రైతు బజార్ నిర్మించి గతేడాది నవంబర్ 27న ప్రారంభించారు. దీనిలో రైతులు, డ్వాక్రా, కిరాణా ఇతర దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నాలుగు దుకాణాలు, 12 బ్లాకులు నిర్మించారు. ప్రారంభం రోజునే రైతు బజార్ తరలించాలని అనుకున్నా విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ప్రారంభించి నెల రోజులు దాటిపోయినా విద్యుత్తు సౌకర్యం మాత్రం కల్పి ంచలే కపోయారనే విమర్శలు వినపడుతున్నాయి. దీంతో ఆర్ట్స్ కాలేజ్ వద్దనే రైతుబజార్ కొనసాగుతుండగా కొత్త రైతుబజార్ మాత్రం ఖాళీగా ఉంటోంది. సమస్య సమస్య గానే మిగిలి పోయిందని వినియోగదారులు అందోళన చెందుతున్నారు. అధికా రులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

6న ఎన్‌ఆర్‌ఐల బృందం సాంస్కృతిక ప్రదర్శన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అమెరికాలో తాన్‌సేన్, త్యాగరాజ స్వామి పేరిట సంస్థను నెలకొల్పి భారతీయ కళలను, సంప్రదాయాలను పోషిస్తున్న ఎన్‌ఆర్‌ఐల బందం రాజమహేంద్రవరంలో జనవరి 6న సాంస్కతిక ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందుకు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ పక్షాన అలయన్స్ సహేలి క్లబ్ సహకరిస్తోంది. ఈ నేపథ్యంలో అలయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టిఎస్‌ఎన్ రెడ్డి, డిప్యూటీ గవర్నర్ కొయ్యాన కుమారి, ఎన్‌ఆర్‌ఐ సీతా మాడభూషి, సహేలి క్లబ్ సుధామణి, మాధవి, కె.బుచ్చిరామ్‌లతో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కొయ్యాన కుమారి మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఇప్పుడు సాంస్కతిక కార్యక్రమాలను తలపెట్టిందన్నారు. శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఈనెల 6వ తేదీ సాయంత్రం 5.30 గంటల నుంచి ఎన్‌ఆర్‌ఐ బందం సాంస్కతిక ప్రదర్శన జరుగుతుందన్నారు. టిఎస్‌ఎన్.రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సాంస్కతిక కార్యక్రమాలు చేపట్టడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. సీతా మాడభూషి మాట్లాడుతూ అమెరికాలో తాన్‌సేన్, త్యాగరాజ సంస్థ ద్వారా కూచిపూడి, సంగీతం తదితర అంశాల్లో శిక్షణ ఇస్తూ ఏటా భారత దేశంలో కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌లో మరీ ముఖ్యంగా రాజమహేంద్రవరంలో పెద్దఎత్తున ప్రదర్శనలు ఇవ్వాలని భావించామన్నారు. తనతో పాటు తన గురువు చంద్రశేఖర మహంకాళి, మైసూరుకి చెందిన మంజునాథతో పాటు ఫక్రు పతీ కుమార్, ఇంద్రజిత్ ఘోష్, గౌరీశంకర్, కథక్ డాన్సర్ జోషి తదితర ప్రముఖ విద్వాంసులు ఇక్కడ ప్రదర్శనలు ఇస్తారని తెలిపారు. కె.బుచ్చిరామ్ మాట్లాడుతూ దేశీయంగా ఏర్పడ్డ అలయన్స్ క్లబ్‌కి కేవలం 10ఏళ్ల చరిత్ర ఉన్నప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా అద్వితీయ గుర్తింపు పొందిందని చెప్పారు.

సృజనాత్మకతతోనే లక్ష్యాల సాధన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు సాంకేతిక విద్యలో సృజనాత్మక దృక్పథంతో వ్యవహరిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కెవిఎన్.కార్తీక్ తెలిపారు. ఆనాతవరం ప్రసిద్ధా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు సృజనాత్మకతను జోడించి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిండగుదిడి మోహన్, ప్రిన్సిపల్ ఎడిద వీరభద్రం, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీలలిత కళా నృత్యనికేతన్ ఆధ్వర్యాన నృత్యప్రదర్శన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం అర్బన్

శ్రీలలిత కళా నృత్యనికేతన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రాజమహేంద్రవరం సరస్వతి ఘాట్‌లో నృత్యప్రదర్శన నిర్వహి ంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలతో గోదావరి మాతకు వార్షిక పౌర్ణమి సాంస్కృతిక అరాధనలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని నాట్యాచార్యులు అరవ అనిల్(ఆంజనేయులు) తెలిపారు. తమ శిష్య బృందంతో కూచిపూడి, జాన పద నృత్య ప్రదర్శన జరిగిందన్నారు. నృత్యప్రదర్శన చేసిన విద్యా ర్థులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తోట సుబ్బారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దొండపాటి సత్యం బాబు, జివి.రమణ, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అర్హులుంటే ఒకే కుటుంబానికి చెందినవారైనప్పటికి అన్ని కేటగిరిల పింఛన్లు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారని ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు వెల్లడించారు. స్థానిక 11వ వార్డులో శ్యామలాంబ మున్సిపల్ పాఠశాల వద్ద బుధవారం జరిగిన జన్మభూమి, మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడా చైర్మన్ గన్ని కృష్ణ, మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ విజయరామరాజు, తెలుగుయువత నాయకుడు ఆదిరెడ్డి వాసు, బిజెపి నాయకుడు యెనుమల రంగబాబు, టిడిపి వార్డు అధ్యక్షుడు రాజేంద్ర, కార్పొరేటర్ కళింగసూర్యనారాయణ, నగరపాలకసంస్థ అధికారులు వైవి.కోటేశ్వరరావు, బివి.సన్యాసిరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి ఇళ్లు, ఫించన్లు మంజూరవుతాయని మేయర్ పంతం రజనీశేషసాయి తెలిపారు. నగరానికి 4,200 ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులను డ్రా తీసి ఎంపిక చేస్తామని తెలిపారు. ఇవి కాకుండా మరో 3,800 ఇళ్లు కూడా మంజూరయ్యాయన్నారు. స్థానిక 9వ డివిజన్‌లో బుధవారం జరిగిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్డు కార్పొరేటర్ కోసూరి చండీప్రియ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ఆకుల సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, ఇఇ సత్యకుమారి, డిఇ ప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు

జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో వైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. నగరంలో రోజుకు ఎనిమిది చోట్ల జరుగుతున్న జన్మభూమి గ్రామసభల వద్ద నగరపాలకసంస్థకు చెందిన వైద్యుల బృందం తమ శిబిరాలను నిర్వహిస్తోంది. స్థానిక 11వ వార్డులో శ్యామలాంబ నగరపాలకసంస్థ పాఠశాల వద్ద బుధవారం జరిగిన గ్రామసభలో మెడికల్ ఆఫీసర్ జి.మధుబాబు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. పారామెడికల్ స్టాఫ్ అనిల్‌కుమార్, సిబ్బందితో కలిసి ఆయన తమ వద్దకు వచ్చిన వారికి బిపి, సాధారణ పరీక్షలు నిర్వహించారు .అర్బన్ హెల్త్‌సెంటర్లలో అందిస్తున్న వైద్యసేవల గురించి వివరించారు. ఈ శిబిరాల నిర్వహణకు రెండేసి బృందాలను నియమించారు. నగరంలో జరుగుతున్న గ్రామసభల వద్ద వీరికి బాధ్యతలను కేటాయించారు.

రాజమహేంద్రవరం రూరల్ : కాతేరులోని వెంకటనగరం పంచాయతీలో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను స్థానిక రూరల్ ఎంఎల్‌ఎ బుచ్చయ్యచౌదరికి తెలిపారు. జిల్లా నోడల్ అధికారి జిల్లా ఫారెస్ట్ డిఎఫ్ఒ అనంతశంకర్ ఐఎఫ్‌ఎస్ వారు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎడి రామ్‌సాయి అధ్యక్షత వహించారు. మండల రెవెన్యూ అధికారి కంగల పోసియ్య, మండల పరిషత్ ఇన్‌ఛార్జి కె.సుబ్బారావు, విద్యాశాఖాధికారి కె.నర్శింహారెడ్డి, హౌసింగ్ ఇఇ జి.సోములు పాల్గొన్నారు.

గోకవరం : ప్రజాసంక్షేమపథకాలు అమలుచేయడమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్‌పిటిసి సభ్యులు పాలూరి బోసుబాబు అన్నారు. గోకవరం మండలం కొత్తపలి, ఇటుకాయలపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కుందేటి అప్పాయమ్మ, కందేపల్లి రాంబాబు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి ప్రత్యేకాధికారి కె.చిట్టిబాబు, టిడిపి మండలాధ్యక్షులు దొడ్డ విజయ్, ఎంపిపి ఈది రత్నాజ్యోతి అశోక్, వైస్ ఎంపిపి పి.రామకృష్ణ, మాజీ ఎంపిపి జనపరెడ్డి సుబ్బారావు హాజరయ్యారు.



గోకవరంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఐసిడిఎస్ గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. వెలుగు ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, అర్హులైన లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పివివి.గోపాలకృష్ణ, ఎంపిడిఒ ఎంవి.రమణరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, వెలుగు ఇన్‌ఛార్జి ఎపిఎం నాగార్జున, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హిమశ్రీ, సీనియర్ టిడిపి నాయకులు వల్లేపల్లి సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ సుబ్బలక్ష్మి, పిఆర్‌జెఇ హిమశంకర్, హౌసింగ్ ఎఇ తాతరావు, ఎపిఒ కృష్ణంరాజు, ఎఒ పద్మలత, ఎంఇఒ బి.గైరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం లబ్బర్తి, లాగరాయి, లోదొడ్డి, వాతంగి గ్రామాల్లో సర్పంచులు పి.పెద్దిరాజు, వి.బాలకృష్ణ, ఎల్.రాంబాబు, జాన్‌బాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజలు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.నూకరత్నం, జెడ్‌పిటిసి కె.బుజ్జిచిన్నాలమ్మ, వైస్ ఎంపిపి జె.శివరామచంద్రరాజు, సొసైటీ అధ్యక్షులు గనజాల తాతరావు, ఎంపిడిఒ కెఆర్.విజయ, తహశీల్దార్ జె.శ్రీనివాసులు మైనర్ ఇరిగేషన్ ఇఇ డి.అబ్రహం, డిఇ కెఆర్‌కె.విశ్వేశ్వరరావు, ఎఇ రాజు, రాజవొమ్మంగి ఎస్ఐ ఎస్.రవికుమార్, ఎంఇఒ కె.తాతబ్బాయిదొర, సిడిపిఒ జి.రాఘవులు, ఎపిఎం ఎన్.సూరిబాబు, పిఆర్‌జెఇ రవితేజ పాల్గొన్నారు.

లయన్స్ ఎలైట్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - కాకినాడ

లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలకు క్లబ్ ఫౌండర్ ముంజులూరి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. స్థానిక చల్లా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన లయన్స్ ఫ్యామిలీ గెట్ టుగెదర్ సమావేశంలో సభ్యుల సహకారంతో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులకు సైకిళ్ళు, స్కూలుకు బీరువా అందజేశారు. క్లబ్ అధ్యక్షులు అజ్జరపు మల్లిఖార్జునరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ ఎలైట్ సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని చెప్పారు. సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేసిన తీరు స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులు ఇతరులకు ఉపయోగపడేలా ఉంటే వాటిని జాగ్రత్తగా అందజేసే వినూత్న సేవా కార్యక్రమాన్ని లయన్స్ ఎలైట్ శ్రీకారం చుట్టడం సేవా సంస్థలకు మార్గదర్శకంగా ఉండన్నారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో కుటుంబ సభ్యులందరినీ భాగస్వామ్యం చేయడం ద్వారా సేవా కార్యక్రమాల పట్ల అవగాహన చేసుకోవడం వీలుంటుందని చెప్పారు. సభ్యులందరి గృహాల్లో అనేక గృహోపకరణాలు, వస్త్రాలు, వాహనాలు, వినియోగించని యెడల వాటిని అవసరమైనవారికి అందజేయడానికి లయన్స్ ఎలైట్ ప్రత్యేక ప్రాజెక్టు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందుకూరి చంద్రమౌళి శర్మ, మాండలిక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్, సీతారామ, రవి కుమార్, శ్రీరామరాజు, నందూరి సుబ్బారావు, వెంకటరామారావు, శివకుమార్, శ్రీనివాస్, ఫణీంద్ర, కటకం శ్రీనివాస్, మూర్తి, డాక్టర్ చంద్రగుప్తాతో పాటు యానం, కాకినాడ, పరిసర ప్రాంతాల్లో వున్న లయన్స్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రామకృష్ణ పబ్లిక్ స్కూలు విద్యార్థి ఉమ అన్నమాచార్య గీతాలపై చేసిన నృత్యం సభికులను ఆకట్టుకుంది. శ్రీలక్ష్మి శ్రావ్య, వాణికిషోర్‌లు దశావతారాల నృత్యప్రదర్శన చేశారు.

ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల డ్రా ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ



డ్రా విధానాన్ని ప్రారంభిస్తున్న జెసి

జిల్లాలో ప్రజలకు వంటగ్యాస్ సరఫరా కోసం ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల నియామకం ఆన్‌లైన్ డ్రా ద్వారా పంపిణీ చేసే విధానాన్ని జెసి డాక్టర్ ఎ.మల్లికార్జున ప్రారంభించారు. బుధవారం స్థానిక విధాన గౌతమి సమావేశ మందిరంలో ఆన్‌లైన్ డ్రా విధానం గురించి ఆయన వివరించారు. జిల్లావ్యాప్తంగా 72 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో దీపం కనెక్షన్లకు ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగా 15 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లను నియమించామని తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నవారికి డ్రా ద్వారా ఆయా ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూటర్లుగా నియమించామన్నారు. మొత్తం కంప్యూటరైజ్ ఆన్‌లైన్ డ్రా విధానాన్ని వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించామన్నారు. జిల్లాలో కొత్తగా పెనుకూరు, కోటనందూరు, అడ్డతీగల, జెడ్డంగి, గోకవరం, ఉప్పలగుప్తం, గంగవరం, అంతర్వేది, రౌతులపూడి, చింతూరు, కత్తిపూడి, రంగంపేట, పెదమల్లాపురం, నెల్లిపూడి, వరరామచంద్రపురం ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూటర్లను ఎంపిక చేశామని తెలిపారు. రిజర్వేషన్ల వారీగా ఎంపిక జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కె.కృష్ణారావు, ఐఒసి డిజియం ఎకె.నాయక్, హెచ్‌పిసిఎల్ డిజియం ఎన్.శ్రీనివాసరావు, ఏరియా సేల్స్ మేనేజర్ రవికుమార్, భారత్ పెట్రోలియం కార్పోరేషన్ టెరిటరీ మేనేజర్ బి.రమేష్, సేల్స్ ఆఫీసర్ నితిన్ థామ్సన్, హెచ్‌పిసి డిప్యూటీ మేనేజర్ శ్యామ్‌సుందర్, ఐఒసి అసిస్టెంట్ మేనేజర్ కిరణ్‌చంద్, ఎన్ఐసి అధికారి ఉస్మాన్‌తో పాటు , పౌరసరఫరాల అధికారులు ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు పోరాటం

ప్రజాశక్తి - పిఠాపురం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిరంతరం పోరాడుతూనే ఉంటామని మాలమహానాడు జిల్లా కార్యదర్శి, 24వ వార్డు కౌన్సిలర్ ఖండవల్లి లోవరాజు అన్నారు. అంబేద్కర్ ఆశయాలతో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దార త్రిమూర్తులు, పి.నాగేశ్వరరావు, ఎంవివి.ప్రసాద్, బి.గంగాధర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి- కాకినాడ

విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. బుధవారం భోజన విరామ సమయంలో డిఇ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నేతలు రవికుమార్, వివి నాగు తదితరులు మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకూ కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపడతామన్నారు. అనంతరం నిరవధిక సమ్మె నిర్వహించేందుకు సిద్ధపడతామని చెప్పారు. అనంతరం వినతి పత్రాన్ని డిఇలు ఎవి రమణ, జి.ప్రసాద్‌కు అందజేశారు.

కత్తి యుద్ధం పోటీలకు 'ఆదిత్య' విద్యార్థి

ప్రజాశక్తి -కాకినాడ

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీస్ కత్తి యుద్ధం పోటీలకు తమ కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న యండమూరి సాయి దిలీప్ కుమార్ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో గల ఎస్‌వికెపి, డాక్టర్ కెఎస్.రాజు కళాశాలలో జనవరి 2న ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర కళాశాలల ఫెన్సింగ్ పోటీలు జరిగాయన్నారు. చక్కని ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన సాయి దిలీప్ కుమార్ ఈ నెల 17,18 తేదీల్లో అమృతసర్‌లో జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటాడన్నారు.

బాలకార్మిక చట్టంపై ఎంపీ ప్రశ్న

ప్రజాశక్తి- కాకినాడ

దేశంలో బాలకార్మిక చట్టం అమలులో ఉందా అని శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బుధవారం అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు ప్రశ్నించారు. జాతీయ బాల కార్మికుల చట్టం అన్ని రాష్ట్రాల్లోనూ, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ సక్రమంగా అమలు జరుగుతుందా లేదా అని ప్రశ్నించారు. బాల కార్మికుల పునరావాసం ద్వారా ఏయే సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నారో తెలపాల్సిందిగా కోరారు. దీనిపై కేంద్రమంత్రి సంతోష్‌కుమార్ గాంగ్వర్ స్పందించి సమాధానమిచ్చారు. బాలకార్మిక వ్యవస్థ సామాజిక సమస్యల వల్ల, పేదరికం, నిర్లక్ష్యం వల్ల వస్తుందని చెప్పారు. 20 ఏళ్ల భారత జనాభా లెక్కల ప్రకారం దేశంలో 5 నుండి 14 సంవత్సరాల లోపు బాల కార్మికులు 43.53 లక్షలు ఉన్నారని చెప్పారు.

28న స్టాటిస్టిక్స్ ఒలింపియాడ్ పరీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్-2017 పరీక్ష నిర్వహిస్తామని సిబ్బంది చెప్పారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన సిఆర్.రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు.. 2017-18 విద్యా సంవత్సరానికి గాను ఈ పరీక్ష ను జనవరి 28 ఆదివారం 9.30 నుండి 12.30 వరకూ కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష వ్రాయడానికి జనవరి-08 లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. జనరల్ నాలెడ్జి, లాజికల్ థింకింగ్,కాంప్రహెన్షన్ రూపంలో ఈ పరీక్షలో ఉంటుందని చెప్పారు.

కరాటేతో విద్యార్థులకు రక్షణ

ప్రజాశక్తి-కరప

విద్యార్థి దశ నుంచి కరాటే అభ్యసించడం వల్ల విద్యార్థినులకు ఆపదలో రక్షణ ఇస్తుందని హెచ్ఎం ఎన్‌బివి రాణా ప్రతాప్ అన్నారు. బుధవారం కూరాడ హైస్కూల్‌లో విద్యార్థినులకు కరాటే శిక్షణ జి.లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల పిఇటి లంక జాన్, బండి మార్షల్ ఆర్ట్స్ కో ఆర్డినేటర్ టి.అబ్బులు పర్యవేక్షణలో నిర్వహించారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి -సామర్లకోట

భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి మహిళా ఉపాధ్యాయినిలకే కాక యువత ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయులని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని హెచ్ఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్య ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయినులు ఎవిఎల్ కుమారి, కె.అరుణ, డివి.ఆర్ఎన్.వల్లి, ఎ.శ్రీవల్లి, సంధ్యారాణి, రమాదేవి, భద్రావతి, బి.శ్రీలక్ష్మి, పిఎఎస్.లక్ష్మి, లక్ష్మీదేవి, ప్రవల్లిక, షిఫియుల్లా, డివివి.సత్యనారాయణ, కెవివి.సత్యనారాయణ, కె.శ్రీనివాసు, ఎం.వెంకటేశ్వర్లు, బాలాజీ, ఎపి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం : మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి స్థానిక గీతం స్కూల్లో నిర్వహించారు. తొలుత చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఓలేటి వెంకటేశ్వరరావు మాట్లాడారు.

స్థానిక సుందరయ్య కాలనీల్లో సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐద్వా నాయకులు కుంచే మణి, దడాల నాగ వెంకటలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణకుమారి, నాగలక్ష్మి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కరప : స్త్రీలకు విద్య నేర్పించేందుకు సావిత్రిబాయి పూలే ఎంతో శ్రమించారని వేళంగి హైస్కూల్ హెచ్ఎం బివి శివప్రసాద్ పేర్కొన్నారు. వేళంగి మెర్లస్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం సావిత్రి బాయి 187వ జయంతి సందర్భంగా పాఠశాల అసెంబ్లీ కార్యక్రమంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలు కనకదుర్గను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యా యురాలు బి.సుమశ్రీ, జి.శశికళ, ఎం.నీరజ, ఎస్.సంధ్యారాణి, చాందిని శిరీషా, పివి శ్రీనివాసకుమార్, వి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

కాజులూరు : భారతీయ తొలి ఉపాధ్యాయిని, నిమ్నవర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే 187 జయంతి సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సిద్దు ఆధ్వర్యంలో గొల్లపాలెం కాకతీయ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు.

పాఠశాలకు ప్రింటర్,స్కానర్ అందజేత

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ఆంధ్రకేసరి మున్సిపల్ ఉన్నత పాఠశాలకు రామకృష్ణ మెడికల్ ట్రేడర్స్ యజమాని కేదారిశెట్టి రామారావు రూ.14 వేల విలువైన ప్రింటర్, స్కానర్లను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సెలీనా సపర్ణ దాతకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టివివిఎస్.మూర్తి, శర్మ, జగన్ పాల్గొన్నారు.

జన్మభూమిలో వృద్ధుల ఆవేదన

ప్రజాశక్తి-కాకినాడ

పింఛన్లు మంజూరు చేయాలని జన్మభూమి కార్యక్రమంలో వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నగరంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వృద్ధులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. 70 ఏళ్ళు వచ్చినప్పటికీ తమకు పింఛన్లు మంజూరు చేయడం లేదన్నారు. తమగోడు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి పెట్టామన్న జన్మభూమిలో తమ గోడు వినేవారే కరువవుతున్నారని వాపోయారు. దుమ్ములపేట ప్రాంతానికి చెందిన ఓసుపల్లి రాజమ్మ, అమ్మన్న తదితరులు తమకు పింఛన్లు మంజూరు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజమ్మ మాట్లాడుతూ తనకు భర్త లేడని, కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది.

మంత్రి యనమలకు ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడుకు ల్లా జెఎసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం బుధవారం వినతి పత్రం ఇచ్చారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంత్రిని కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ, పిఆర్‌సి విడుదల చేయాలని తెలిపారు. బకాయిలను విడుదల చేసే విధంగా మంత్రి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

9వ డివిజన్‌లో గర్భిణులకు సీమంతం

ప్రజాశక్తి - కాకినాడ

జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా 9వ డివిజన్‌లో గర్భిణులకు బుధవారం సీమంతం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ కంపర రమేష్, ఐసిడిఎస్ అధికారి పంతం సావిత్రి, మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి సామ్యూల్ తదితరులు సీమంతం కానుకలను అందజేశారు. మొత్తం 10 మందికి చీరలు, స్వీట్లు, పసుపు, కుంకుమ అందజేశారు.

20 నుంచి మున్సిపాల్టీలకు ర్యాంకింగ్

ప్రజాశక్తి - సామర్లకోట

జనవరి 20వ తేదీ నుంచి స్వచ్ఛ భారత్ పని తీరుపై ప్రతి మున్సిపాల్టీకి ర్యాంకింగ్ ఇస్తారని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతి మున్సిపాల్టీల్లో పనితీరును స్వచ్ఛ భారత్ ద్వారా తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా సామర్లకోట మున్సిపల్ కార్యాల యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు, కో ఆర్డినేటర్ ప్రసన్న, సుగుణ రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 4041 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు చెప్పారు. సెంట్రల్ టీమ్స్ జనవరి 20వ తేది నుంచి ప్రతి మున్సిపాల్టీని సందర్శించి ర్యాంకింగ్ ఇస్తారని చెప్పారు. మొత్తం 4000 మార్కులకు 1400 మార్కులు చెత్త సేకరణపై 1200 మార్కులు క్షేత్ర పరిశీలనకు, 1400 మార్కులు ప్రజల స్పందనకు కేటాయిస్తారని చెప్పారు. ప్రతి మున్సిపాల్టీలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ, బహిరంగ మూత్ర విసర్జన, కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్ ఇప్పుడు శుభ్రంగా అందుబాటులో ఉంటున్నాయా, పురసేవలు మీ సమస్యల పరిష్కారం కోసము వినియోగిస్తున్నారా, ఈ విషయాలపై స్వచ్ఛ భారత్ మిషన్‌వారు మున్సిపాల్టీ పట్టణ ప్రజలను అడిగి తెలుసుకుంటారని చెప్పారు. సామర్లకోట పట్టణ ప్రజలను పట్టణానికి మంచి ర్యాంకింగ్ వచ్చేవిధంగా కృషి చేయాలని కమిషనర్ కోరారు.


ఫుట్‌బాల్ పోటీలకు పెద్దాపురం బాలిక



ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం క్రిస్టియన్ పేటకు చెందిన పెర్లిన్ సువర్ణ సహాయం (స్వైని) జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యింది. సామర్లకోట మేరీ మెక్లారిన్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న బాలిక ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యింది. ఈ నెలలో గుజరాత్‌లో జరిగే ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టులో బాలిక పాల్గొంటుంది. బాలిక తండ్రి దైవ సహాయం, బాలిక మేనత్త స్టెఫీ కూడా ఫుట్ బాల్ క్రీడాకారులు కావడం విశేషం. బాలికను మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి అభినందించారు.

ఆర్.బి.కొత్తూరులో నేత్ర వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-పెద్దాపురం

మండలంలోని ఆర్.బి.కొత్తూరులో అభయాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యాన కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 220 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 41 మందిని ఆపరేషన్లు చేసేందుకు ఎంపిక చేశారు. 110 మందికి కళ్లజోళ్లు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు నూనె రామారావు, మలిరెడ్డి సత్తిబాబు, ఎంద్రు రామారావు, సబ్బినీడి బాబ్జి, ఎంద్రు సత్తిబాబు, పాలచర్ల జగ్గారావు, సబ్బినీడి అబ్బు, రెడ్డి సత్యనారాయణ, దేశిన నల్లబాబు, ఉండవల్లి సూర్యభాస్కరరావు, సారయ్య పాల్గొన్నారు.

6న ప్రత్తిపాడుకు లోకేష్ రాక

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఈ నెల 6న పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్తిపాడు వస్తున్నారని ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు తెలిపారు. ప్రత్తిపాడులో డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా నివాసంలో కార్యకర్తల సమావేశంలో వరుపుల రాజా మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి నారా లోకేష్ వస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొమ్ముల కన్నబాబు, టిడిపి మండల అధ్యక్షులు గొంతిన సురేష్, యాళ్ల విశ్వేశ్వరావు, పర్వత సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు వాయిదా

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురంలో ఈ నెల 4 నుంచి జరగాల్సిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు అనివార్య కారణాల వల్ల ఈ నెల 27, 28 తేదీలకు వాయిదా వేసినట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రొంగల ఈశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మహాసభలు యథావిధిగా స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ మహాసభల్లో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎంఎల్‌సి రాము సూర్యారావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జె.రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అశోక్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇ.అనిల్‌కుమార్, డి.సత్తిబాబు పాల్గొన్నారు.

6 నుంచి సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-పెద్దాపురం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఈ నెల 6, 7 తేదీల్లో పెద్దాపురం మహారాణి కళాశాలలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్టు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.అనిల్‌కుమార్, డి.సత్తిబాబు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో అన్ని హైస్కూళ్లకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, కోకో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 5న ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఆటల పోటీల ముగింపు అనంతరం జరిగే సభలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు.



మెమెంటో ఇస్తున్న శేషారెడ్డి

'ఆదిత్య'లో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో వ్యవస్థాపకతపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆదిత్య యాజమాన్యం తెలిపింది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వివేక్ కొప్పర్తి పాల్గొని మాట్లాడారు. వైద్య రంగంలో వ్యవస్థాపకతపై విశేష అనుభవాన్ని గడించి భారతదేశంలోనే కాక ఎఎస్ఎల్ లో కూడా ఆధునిక విధానాల ద్వారా కామెర్లకు మందులు, నివారణ చర్యలను ప్రజలకు అందించడంతో విజయవంతం అయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎన్.సుగుణారెడ్డి పాల్గొన్నారు.

మరిడమ్మ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ చైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.పుష్పనాథం ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీల ద్వారా రూ. 2,57,028 ఆదాయం లభించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తమండలి సభ్యులు ఆకుల మురళీకృష్ణ, రాయి మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవాసంస్థల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గండేపల్లి

సమాజంలో స్వచ్ఛంద సేవాసంస్థల పాత్ర కీలకమని మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం మండలంలో సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల క్యాషియర్, శారద రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు తోటకూర గంగాధర్ ఆధ్వర్యంలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ్‌కృష్ణ, అధ్యాపకులు టి.గంగాధర్, కార్యదర్శి విజయకుమారి, విశ్వనాథం, సభ్యులు పివివి సత్యనారాయణ, పెంటకోట గంగాధరావు, ఎస్. బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

మోసగించడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసగించడమే ధ్యేయంగా పని చేస్తోందని జగ్గంపేట వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం గండేపల్లి మండలం మురారిలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నామని చెప్పుకునే ఈ రాష్ట్రం తూతూమంత్రంగా సమస్యలను పరిష్కరించకుండా సేవలు పొగడతతోనే గడుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెలగళ్ల దొరబాబు, బి.రామారెడ్డి, ఎస్.ఎల్లయ్యచౌదరి, పాము సూరిబాబు, కోడిగుడ్ల శ్రీను పాల్గొన్నారు.

ఎపిఒ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-కోటనందూరు

బుధవారం జిల్లా ట్రైనీ కలెక్టర్ ఆనంద్ మండల కేంద్రమైన కోటనందూరులో ఉన్న వెలుగు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. స్త్రీనిధి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ వినియోగం, స్వయం ఉపాధి గ్రూపుల పనితీరు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెలుగు సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం అన్నపూర్ణ, ఎపిఎం సూర్యకుమారి, ఏరియా కోఆర్డినేటర్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సిఐటియు నేత పరామర్శ

ప్రజాశక్తి-కోటనందూరు

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జీడిపిక్కల కార్మికులను సిఐటియు తుని ఏరియా ఉపాధ్యక్షురాలు షేక్ పద్మ, కార్యదర్శి బర్ల చిన్న నూకరాజు తుని ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. తుని మండలం హంసవరం గ్రామానికి చెందిన నక్కా కొండబాబు, బర్ల చిన్న నూకరాజు హంసవరం జీడిపిక్కల ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. వీరు ఫ్యాక్టరీకు వెళుతుండగా ప్రమాదవశాత్తు బైకుపై నుండి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరు తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఉపాధి సొమ్ముల కోసం ఎపిఒ నిలదీత

ప్రజాశక్తి - కోటనందూరు

టిజె నగరం, బొద్దవరం, అల్లిపూడి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు తమ వేతనాల కోసం ఎపిఒను నిలదీశారు. ఆరు నెలలుగా పనిచేసిన ఉపాధి కూలీల డబ్బులు ఇవ్వకపోవడంతో ఎపిఒను కూలీలు నిలదీశారు. తాము కష్టపడి పనిచేసిన డబ్బులు ఇవ్వడానికి ఆయా శాఖ సిబ్బంది చొరవచూపడం లేదని డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ, ఉపాధి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎపిఒ బి.సత్యనారాయణ ఉపాధి నిధులు కేంద్రప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల పూర్తిస్థాయిలో కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. దశల వారీగా కూలీలందరికీ డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న సంతోష్

ప్రజాశక్తి-పిఠాపురం

విద్యార్థులను తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచడం వల్ల చదువుల్లో చురుకైన పాత్ర పోషించడమే కాక ఉన్నత శిఖరాలను చేరుకుంటారని యుఎస్ చెందిన గ్లోబల్ హెడ్ ట్రైనర్ శ్రీదేవి, న్యూజిలాండ్‌కు చెందిన ఎల్.సంతోష్ అన్నారు. మండలంలోని పిఎంఆర్ విద్యామందిర్‌లో బుధవారం తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, వాటి నుంచి ఎలా వారిని బయట పడేయాలి అనే అంశాలపై ఉదయం నుంచి రాత్రి వరకూ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభిరుచులకు అనుగుణంగా నడుచుకోవాలని చెప్పారు. అల్లరి చేశారని దండించడం వల్ల ఉపయోగం లేదని వారికి అర్థమయ్యే రీతిలో నడుచుకోవాలని వివరించారు. వారి ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణ, సేవా గుణాలను అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంఆర్ కరస్పాండెంట్ పాలూరి నాగినీ చంద్ర విజయ్, చైర్మన్ మాదేపల్లి వినీల్ వర్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కృష్ణ మాదిగ అరెస్టుకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి-జగ్గంపేట

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అరెస్టుకు వ్యతిరేకంగా మండలంలోని మల్లిశాల గ్రామంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు పైడిమళ్ల మల్లేష్ మాట్లాడారు. ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం ఉద్యమం చేస్తున్న తమ నాయకుడ్ని అక్రమంగా అరెస్టుచేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆకుమర్తి గణేష్, జిల్లా నాయకులు వల్లూరి సత్తిబాబు, గోడ్డె రాణి, డి.సుబ్బారావు, వల్లూరి జయలక్ష్మి, మూర్తి పాల్గొన్నారు.

దీని దుంప తెగ...

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



కంద దుంప

ప్రత్తిపాడులో కొలిశెట్టి త్రిమూర్తి ఇంట్లో కందదుంప తాబేలు రూపంలో దర్శనమిచ్చింది. ఈ కంద దుంప ఇంటి ఆవరణలో తాబేలు రూపంతో ఉండడంతో చుట్టుపక్కలా వారందరూ వచ్చి ఈ దుంపను ఆసక్తిగా తిలకిస్తున్నారు. తాబేలు రూపంలో ఉండడంతో అందరినీ ఆకట్టుకుంది.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జగ్గంపేట

రైతు సంక్షేమమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తోందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా శిథిలావస్థలో ఉన్న సహకార సంఘం భవనానికి రూ.62 లక్షలు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నిర్మాణానికి రూ.42 లక్షల నిధులు వెచ్చించి నూతన భవనాలను నిర్మించినట్టు చెప్పారు. మంత్రి నిమ్మకాయల చినరాజప్ప గురువారం ఈ భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బ్యాంకు ద్వారా ఇప్పటివరకు రూ.13 వేల కోట్ల వ్యాపారం సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎస్‌వియస్ అప్పలరాజు, వైస్ ఎంపిపి మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి సాయిబాబు, జంపన సీతారామచంద్రవర్మ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని పెద్దాపురం ఎఎంసి చైర్మన్ ముత్యాల రాజబ్బాయి అన్నారు. బుధవారం పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. 10 రోజులపాటు జరిగే ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలకు దూరమవుతోందని అన్ని రకాల క్రీడలనూ ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. పూర్వకాలం నుంచి వస్తున్న సాంప్రదాయబద్ధ క్రీడల గురించి ఈ తరం మరిచిపోతోందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం ప్రస్ఫుటిస్తుందన్నారు. 10 రోజులపాటు జరిగే ఈ కబడ్డీపోటీల ముగింపు అనంతరం జరిగే సభలో విజేతలకు బహుమతులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లపు బంగారమ్మ, ఎంపిటిసి కల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ ఎం.భరతలక్ష్మి తెలిపారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలో సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనిలోభాగంగా హాస్టల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు, భోగి మంటలు, గొబ్బిళ్లు, బొమ్మల కొలువు, చిన్న పిల్లలకు భోగి పండ్ల వేడుక, గాలిపటాలు ఎగురవేయడం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమామణి, సూపరింటెండెంట్ నాగరాజు పాల్గొన్నారు.

బ్యాంకుల్లోనూ తప్పని నగదు కష్టాలు

ప్రజాశక్తి - రాజవొమ్మంగి

బ్యాంకులో కొత్త సంవత్సరానికి నగదు కష్టాలు స్వాగతం పలుకుతున్నాయి. రోజులు, గంటలు తరబడి బ్యాంకుల వద్ద వినియోగదారులు పడిగాపులు కాసినా రూ.వెయ్యి కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. స్థానిక ఆంధ్రాబ్యాంకులో మూడు రోజులుగా డబ్బులు లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాచుకున్న సొమ్మును ఖర్చు చేసుకునేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొందని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. వారి సొమ్మును అనవసరంగా బ్యాంకుల్లో దాచుకున్నామని, ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. డ్వాక్రా మహిళలకు, రైతులకు, అంగన్‌వాడీ అధికారులు, వ్యాపారులు తమ సొమ్మును డ్రా చేసుకుందామని బ్యాంకుకు వస్తున్నారు. బ్యాంకుల్లో డబ్బుల్లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు.



బ్యాంకుల్లో డబ్బులు లేక వెనుదిరుగుతున్న వినియోగదారులు

రాజమహేంద్రవరం నుంచి వారానికి 3 రోజులు స్థానిక ఆంధ్రాబ్యాంకు సుమారు రూ.30లక్షల వరకు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం వ్యాపారం సీజన్‌లో రైతులు కష్టపడి పండించిన ధాన్యం, పత్తి, పొగాకు పంటలకు రావాల్సిన సొమ్ములు పలు కంపెనీలు రైతులు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశాయి. ఆర్‌బిఐ నుంచి విడుదల చేస్తున్న సొమ్ములు కూడా బ్యాంకులు కొత విధించడంతో వినియోగదారులు అడిగిన సొమ్మును ఇవ్వలేకపోతు న్నామని బ్యాంకు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో డబ్బులు జమచేసేవారు తక్కువ, తీసుకునే వారు ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వచ్చింది. కొంత సొమ్ము అయినా ఎటిఎం నుంచి రూ.500, రూ.1000 తీసుకుంటూ వినియోగదారులు సరిపెట్టుకోవాల్సి వస్తుందని మన్యవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగదు, పింఛన్ కోసం వృద్ధులు మహిళలు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ వస్తున్న నేపథ్యంలో బట్టలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు డబ్బులు అవసరమవుతాయి. బ్యాంకుల్లో డబ్బులు లేకపో వడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందుల దృష్టిలో ఉంచుకుని నగదుకష్టాలు లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - మారేడుమిల్లి

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, దీనిపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి గ్రామంలోని ప్రజలకు తెలియజెప్పాలని మారేడుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్‌వి.ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మారేడుమిల్లి పిహెచ్‌సి వైద్యాధికారి చైతన్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు సీజనల్ వ్యాధులు, మలేరియా వంటి వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వాటి నివారణకు తగిన సూచనలు తప్పని సరిగా పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉన్న సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కారెం శివాజీకి సత్కారం

ప్రజాశక్తి - రంపచోడవరం రూరల్

ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద జిల్లా వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్ ఛైర్మన్ డాక్టర్ కారెం శివాజీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్ ఏర్పాటినప్పటి నుంచి నిరుద్యోగ యువకులు ఎస్‌సి, ఎస్‌టిలకు రాజానగరంలోని నన్నయ విశ్వవిద్యాలయంలో జాబ్ మేళా, నిర్వహించామని చెప్పారు. ఈ నెల ఆరో తేదీన ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాల అమలాపురంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళకు 36 కంపెనీలు హాజరవుతాయనారు. ఈ జాబ్ మేళాను దళిత, గిరిజన యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏజెన్సీలో గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, డిఎస్‌సి, టిఇటి రాసే గిరిజన విద్యార్థులకు ఉచిత వసతితో కూడిన కోచింగ్ ఇప్పించాలని వినతి పత్రం కారెం శివాజీకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి యువజన విభాగం అధ్యక్షుడు దూడ స్మిత్ ప్రధాన కార్యదర్శి, గొర్లె పెన్నిన్ బాబు, మెంబర్లు బొరగా త్రిత్వకుమార్, చిన్నం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వీఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌కు అనుమతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మహాశివరాత్రి సందర్భంగా గొల్లవిల్లిలో జరిగే నిమ్మకాయల వెంకట రంగయ్య (ఎన్‌విఆర్) మెమోరియల్ జాతీయ వాలీబాల్ పోటీలకు అనుమతి లభించింది. వాలీబాల్ ఫెడరేషన్ నుంచి బుధవారం ఆనుమతి లభించినట్లు ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.రమణ రావు తెలిపారు. అనుమతి పత్రాన్ని ఎన్‌విఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మకాయల జగ్గయ్యనాయుడుకు వాలీబాల్ అసోసియేషన్ కార్యదరి ఎ.రమణారావు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌విఆర్ అసోసియేషన్ ఉండ్రు రాజాబాబు, అరిగెల నానాజీ, గొలకోటి సత్తిరాజు, మద్దింశెట్టి సురేష్, పిఇటి గొలకోటి ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో యుటిఎఫ్ మోడల్ పేపర్ల సాయంతో 10కి 10 శాతం సాధించాలని సీనియర్ నాయకులు కెవి.రమణ ఆకాంక్షించారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 35 మంది పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి టి.విజయకృష్ణ సహాధ్యక్షులు వై.మురళీ, ఎం.రవి, కెఎస్‌విబి.కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు ఎస్.కాశి, సంఘమిత్ర ఎం.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గత జన్మభూమిలో సమస్యలకు పరిష్కారమేది?

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గత జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తూ అర్హులైన వారికి పింఛన్లు అందిం చలేదని, అందులో కొంతమంది వృద్ధులు చనిపోయారని, ఇప్పటికైనా సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు కోరారు. నంగవరంలో బుధవారం నిర్వహిం చిన జన్మభూమి కార్యక్రమంలో అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, ఆర్‌డిఓ బివి.రమణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా సర్పంచ్ వెంకటేశ్వరరావు గ్రామం లోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొ చ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపిపి నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, అల్లవరం డిసి ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యానాయుడు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సక్రమంగా అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సక్రమంగా అందిం చాలని జెడ్‌పిటిసి సభ్యులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో బుధవారం సన్నవిల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వెంకటలక్ష్మీనారాయణ మాట్లా డుతూ సకాలంలో గర్భిణులకు పౌష్టికాహా రాన్ని అందించాలని నోడల్ అధికారి బిహెచ్. శ్రీనివాసును కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. నాగమణి, ఎంపిపి ఛైర్మన్ నిమ్మకాయల సూర్య నారాయణ మూర్తి, ఎంపిడిఒ జెఎల్ఎన్ .దీక్షితులు, తహ శీల్దార్ ఎస్.సుబ్బారావు, వైద్యాధికారి కెవై .దేవీ కుమారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కాట్రేనికోన : జన్మ భూమి-మాఊరు కార్యక్రమంలో భాగం గా బుధవారం కందికుప్ప, దొంతుకుర్రు గ్రామాల్లో ఆయా సర్పంచులు మేకల వనీతా సాహెబ్, పెయ్యల సత్యనారాయణ అధ్యక్షతన ఆయా గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతుకుర్రు గ్రామసభకు ఎంఎల్‌ఎ దాట్ల బుచ్చిబాబు రెండు గ్రామాల్లోను కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారు లకు అందించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మత్స్యశాఖ జెడి కోటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి డివిజనల్ అటవీశాఖధికారిణి ప్రసన్న, జెడ్‌పిటిసి సభ్యులు నాగిడి నాగేశ్వరరావు, ఎంపిపి ఆకాశం సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

డిఎస్‌సి కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి - రంపచోడవరం రూరల్

త్వరలో ఉచిత డిఎస్‌సి కోచింగ్ సెంటర్ రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు రంపచోడవరం ఐటిడిఎ పిఒ దినేష్‌కుమార్ హామి ఇచ్చారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఎస్‌పి జిల్లా అధ్యక్షులు తెల్లం శేఖర్ తెలిపారు. ఈ మేరకు రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయంలో మంగళవారం ఐటిడిఎ కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. వినతి పత్రంలోని అంశాలు రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల పరిధిలో టీచర్స్ ట్రైనింగ్ పొందిన ఆదివాసీ అభ్యర్థులు సుమారు మూడు వేల మంది వరకు ఉన్నారని చెప్పారు. ఈ ఆదివాసీ అభ్యర్థులు మైదాన ప్రాంతంలో ఉన్న డిఎస్‌సి కోచింగ్ సెంటర్‌లో అధిక ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకోలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. టీచర్స్ ట్రైనింగ్ పొందిన ఆదివాసీ అభ్యర్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఐటిడిఎ అధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ఉచిత డిఎస్‌సి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, డిఎస్‌సి స్టడీ మెటీరియల్స్ ఇవ్వాలన్నారు. హాస్టల్ వసతి రంపచోడవరం కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరామని చెప్పారు. ఏజెన్సీ ఆదివాసీ నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఎబిలిటి టెస్ట్ (ఎపిటిఇటి)లో 30 శాతం (45 మార్కులే) ఉత్తీర్ణతగా పరిగణించాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుంజం పోతురాజుదొర, మోసం కన్నయ్య, అందాల రత్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని ధర్నా

ప్రజాశక్తి - మోతుగూడెం

రాష్ట్ర వ్యాప్తంగా 23 వేలపై చిలుకు ఉన్న ఒప్పంద కార్మిక కాంట్రాక్టులు వారి సమస్యలను పరిష్కారించాలని డిసెంబర్ 15వ తేదీ నుంచి నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరవుతున్నారు. భోజన విరామంలో వివిధ కార్యాలయాల వద్ద నల్లబ్యాడ్జిలతో ఒప్పంద కార్మికులు నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం ఏపి జెన్‌కో సివిల్ కార్యాలయం ఎదుట సుమారు 52 మంది ఒప్పంద కార్మికులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో ఆందోళన నిర్వహించారు. వీరికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చింత రాంబాబు, ప్రాంతీయ కోశాధికారి డివి.రమణ, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఒప్పంద కార్మికులను దశల వారీగా క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఒప్పంద కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఏపి జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ పని చేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు ద్వారా జీతాలు చెల్లించకుండా నేరుగా ఆయా సంస్థల ద్వారా చెల్లించాలని అన్నారు. ఒప్పంద



జెన్‌కో సివిల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఒప్పంద కార్మికులు

కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లిస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించుకోకపోతే జనవరి 24వ తేదీన విజయవాడ వేదికగా ఒప్పంద కార్మికుల జెఎసితో నిర్వధిక నిరాహారదీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పి.సన్యాసిరావు, పేపకాయల శ్రీను, పి.సతీష్, ప్రేమ్‌సన్, సీత, పుష్పా, కన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - విఆర్‌పురం

మండలంలోని సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్.అబ్బులు, ఇతర ఉపాధ్యాయులు పదో తరగతి చదువుతున్న మిడిఎం ఐశ్వర్యను, మిడిఎం వినితను బుధవారం అభినందించారు. ఇటీవల ఐటిడిఎ రంపచోడవరం పరిధిలోని 11 మండలాల ఆశ్రమ పాఠశాలల బాల, బాలికలకు శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకుని రంపచోడవరంలో గణిత టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్టులో ఐశ్వర్య రెండో స్థానం, వినిత 7వ స్థానాన్ని సాధించారు. ఒకే పాఠశాలలో చదువుతున్న వీరిద్దరు గణితంలో తమ ప్రతిభను చాటి పాఠశాలకు గుర్తింపు తీసుకొని రావటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు వారిద్దరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంజా నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆసు లక్ష్మయ్య, పిఇటి కె.లక్ష్మి, ఎంఆర్‌పి గౌరి, ఉపాధ్యాయులు, కె.బాపనమ్మ కృష్ణమూర్తి, సిహెచ్.భారతి, కె.అనిత, ఎస్.త్రివేణి, ఎం.రాజారావు, వి.వరలక్ష్మి, కె.ముత్తయ్య, కె.అరుణ, టి.సుబ్బలక్ష్మి, ఎం.కృష్ణవేణి, పి.శాంత, కె.కుమారి, బి.పుల్లయ్య, బి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ చెరలో గ్రామకంఠం భూమి


అంగన్‌వాడీ సెంటర్ వద్ద అడ్డంగా వేసిన కంచె

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని ఒమ్మంగి గ్రామంలో దశాబ్దాల చరిత్ర కలిగిన గ్రామకంఠం భూమి ఆక్రమణదారులకు నిలయంగా మారింది. ఎన్నో ఏళ్ల నుంచి కాలకృత్యాలకు ఉపయోగించిన గ్రామకంఠం భూమిని కొంతమంది ఆ స్థలంలో తుప్పలను, చెత్తను నరికి కర్రలు పాతి ఈ భూమి మాదే అంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామ కంఠంలో ఉన్న భూములు గత రెండు రోజుల క్రిందట కబ్జాదారులు కబంధహస్తాల్లో చిక్కుకునాయి. తాజాగా ఒమ్మంగి గ్రామంలో సర్వే నెం. 294లో సుమారు 3 ఎకరాల గ్రామకంఠం భూమిని కొందరు ఆక్రమదారులు కబ్జా చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి చదును చేయించారు. గ్రామంలో సుమారు ఈ మూడెకరాల భూమి రూ.రెండు కోట్లకు పైనే విలువ చేస్తుందని గ్రామస్తులు అంటున్నారు. ఈ భూమిని గ్రామంలో చాలా ఏళ్లుగా తుప్పలతో ఉండడం చూసి కొంతమంది ఆక్రమదారులు గత రెండురోజుల కిందట 10 సెంట్లు మాది, 20 సెంట్ల భూమి మాదంటూ కొంతమంది కర్రలు పాతారు. దీంతో గ్రామంలో అలజడి రేగింది. ఈ గ్రామకంఠంలో అంగన్‌వాడీ భవనం ఉంది. తాజాగా బుధవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను కూడా వెళ్లనివకుండా అడ్డుకోవడంతో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే పిల్లలు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ భూమిని కొంతమంది చుట్టు పక్కల ఉన్న భూస్వాములు ఆక్రమించడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం గత 4 జన్మభూమి కమిటీల నుంచి దరఖాస్తులు చేసుకున్నా పేదలకు ప్రజాప్రతినిధులు, అధికారులు గానీ కనీసం ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్ళలోనే కాలం గడుపుతున్నారు.

ఆ మూడు ఎకరాల విలువ రూ. 2 కోట్లు..?

ఒమ్మంగి గ్రామంలో సర్వే నెం. 294లో గ్రామకంఠంలో ఉన్న సుమారు మూడెకరాల భూమి విలువ రూ.రెండు కోట్లకు పైగా ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. ఈ భూమి నివాసగృహాల మధ్యన ఉండడంతో భారీగా రేటుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ గ్రామకంఠం భూమి మెయిన్‌రోడ్డుకు దగ్గరగా ఉండడంతో చాలా మంది ఆక్రమణదారులు భూమిని ఆక్రమించుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రకారం చూస్తే గజం రూ.800 ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. అయితే ఈ మూడు ఎకరాలు రూ.2 కోట్లకు పైగా ఉండడంతో ప్రభుత్వ సొమ్మును కాజేయడానికి ఆక్రమదారులు సిద్ధపడినా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ ఎవరూ స్పందించకపోవడంతో విమర్శలు వెల్లువెత్తాయి.

కన్నెత్తి చూడని అధికారులు

గ్రామంలో దర్జాగా భూమి ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు కన్నెత్తి చూడలేదని, పంచాయతీ సిబ్బంది అయితే ఇంత జరుగుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. సర్వేనెం. 294లో ఉన్న గ్రామకంఠం భూమి విషయమై కొంతవరకు రెవెన్యూ అధికారుల దగ్గర సమాచారం ఉన్నప్పటికీ మిగతా పని అంతా పంచాయతీ అధికారులే చూడాలని రెవెన్యూ అధికారులు అంటున్నారు. కానీ పంచాయతీ అధికారులు గత రెండురోజుల నుండి ఈ విషయం తెలిసినా కన్నెత్తి చూడలేదు. ఒమ్మంగి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని గతంలో ఉన్న ఆరోపణలు ఉండగా ఆ ఆరోపణలపై అధికారులు విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ భూమి విషయంలో వెనక్కి తగ్గారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ భూములను గ్రామంలో ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని ఎన్నో ఏళ్ల నుంచి అర్జీలు పెట్టుకున్నా అతీ గతీ లేకపోవడంతో ఈ ప్రభుత్వ భూమి మీద రసభస జరిగే అవకాశాలున్నట్టు పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది గ్రామకంఠం భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిందిగా పలువురు డిమాండ్ చేస్తున్నారు.

భూమి ఆక్రమణ దారుణం

దువ్వా శేషుబాబ్జి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు



ఒమ్మంగి గ్రామంలో సర్వేనెం. 294లో ఉన్న గ్రామకంఠం భూమిని భూస్వాములు ఆక్రమించుకోవడం దారుణం. ప్రభుత్వ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే భూమిని స్వాధీనం చేసుకోవాలి. గ్రామంలో ఇటువంటి ప్రభుత్వ భూములను అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలే తప్ప ఇలా ఆక్రమించుకుని పోవడం దారుణం.

వివరాలు సేకరిస్తున్నాము

తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు

ఒమ్మంగి గ్రామంలో ఉన్న గ్రామకంఠభూమి ఆక్రమాలకు గురైందన్న విషయంపై పూర్తివివరాలు సేకరిస్తాం. జన్మభూమి సమావేశాల్లో ఉండడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించలేదు. త్వరలోనే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నవారిపై చర్యలు తీసుకుంటాము.

ఇళ్ల స్థలాలకు అడిగినా ఇవ్వలేదు

కొప్పన సుబ్బారావు,స్థానికుడు

గ్రామంలో గత జన్మభూమి కమిటీల్లో ఇళ్ల స్థలాలకు అర్జీ పెట్టుకున్నా ఇవ్వలనదు. ఇలాంటి భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి. గ్రామంలో గత 3 జన్మభూముల నుంచి నిరుపేదలు ఇళ్ళకు దరఖాస్తు చేసుకున్నాము. అయినప్పటికీ ఇళ్ళస్థలాలు కేటాయించ లేదు. ఈ భూములు పేదలకు ఇళ్ళస్థలాలుగా ఇవ్వాలి.


నూతన కార్యవర్గం

వాసవి, వనిత క్లబ్ కార్యవర్గం ప్రమాణం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరంలో ఎన్నో ఏళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవి, వనిత క్లబ్‌ల కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం జరుపుకుంది. వాసవి క్లబ్ అధ్యక్షునిగా బులిశెట్టి రమేష్, కార్యదర్శిగా జొన్నాడ రాజేష్, కోశాధికారిగా భానుగురి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేశారు. వనిత క్లబ్ అధ్యక్షురాలుగా నేతి మమదేవి, కార్యదర్శిగా అనురాధ, కోశాధికారిగా వరలక్ష్మీలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోశాధిరాని వెలగ వెంకట నగేష్, జిల్లా గవర్నర్ సిసి ఛైర్‌పర్సన్ వి.వి.ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

జన్మభూమిలో ప్రజల నిరసన

ప్రజాశక్తి-కూనవరం

పోచవరంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభలో ప్రజాసమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని ప్రజలు ఆందోళన చేపట్టారు. పోచవరం కాలనీ స్కూల్లో తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం జరగలేదన్నారు. పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని, పంచాయతీ కార్యదర్శి పింఛన్ల పంపిణీ సమయంలో మహిళలను దుర్భాషలు ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి కొమరం పెంటయ్య మాట్లాడారు. జన్మభూమిలో ఏ ఒక్క సమస్యా పరిష్కారం కావడం లేదన్నారు. ఈ సభలో జెడ్‌పిటిసి సభ్యురాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి, ఎంపిటిసి సరియం మహాలక్ష్మి, ఎంపిడిఓ సత్యనారాయణమూర్తి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



ప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

రంగోత్సవ్‌లో అలమండకు ప్రథమం

ప్రజాశక్తి - సామర్లకోట

ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి రంగోత్సవ్ పోటీల్లో సామర్లకోటకు చెందిన ప్రముఖ కూచిపూడి నృత్యకారుడు అలమండ ప్రసాద్ కూచిపూడి నృత్యవిభాగంలో ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు. ఈ పోటీలకు పలు దేశాలు, రాష్ట్రాలకు చెందిన కళాకారులు, నృత్యకారులు హాజరయ్యారు. అలమండకు షీల్డు, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేశ విదేశాల్లో కూచిపూడి నృత్య విభాగంలో రాణిస్తున్న నృత్యకారుడు అలమండ ప్రసాద్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎంఎల్‌సి బొడ్డు భాస్కం రామారావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి చంద్రరావు, వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్ (చిన్ని), సీనియర్ వైద్యులు డాక్టర్ చాగంటి శ్రీరామరత్నరాజు, సీనియర్ కళాకారులు, నవలా రచయిత అంబటి అప్పారావు, కంచి మహా సంస్థానం ఛైర్మన్ చంద్రాభట్ల చింతామణి గణపతిశాస్త్రి, భారత మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర, కష్టురు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ చిత్తులూరి వీర్రాజు (రాజా), రోటరీ క్లబ్ నాయకుడు అంబటి సుబ్రహ్మణ్యం, సింగవరపు సాయిబాబు ప్రసాద్‌ను అభినందించారు.

5, 6 తేదీల్లో ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 5, 6 తేదీలల్లో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ వెల్లడించారు. బుధవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కారెం శివాజీ మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారిగా షెడ్యులు కులాలు, షెడ్యూలు తెగల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా ఉద్యోగమేళా ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. 5న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో, అమలాపురం ప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని వెల్లడించారు. ఎంపికైనా వారికి ఆయా సంస్థలు శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తాయని తెలిపారు. జిల్లా వికాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఎన్.రావు మాట్లాడుతూ 5, 6 తేదిలలో సుమారు 40 సంస్థలు హాజరు అవుతున్నాయని, 10వ తరగతి నుంచి పీజీ చదివిన వారి వరకూ పాల్గొనవచ్చునని తెలిపారు. అయా అర్హతలను బట్టి ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

గుడా పరిధిలో సమగ్రాభృద్ధికి ప్రణాళిక : గన్ని

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోదావరి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (గుడా) పరిధిలో సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ వెల్లడించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలోని పాత కౌన్సిల్‌హాలుపై గతంలో మేయర్ ఛాంబర్‌గా ఉన్న కార్యాలయంలో బుధవారం గుడా జోనల్ కార్యాలయాన్ని గన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గన్ని మాట్లాడారు. ఇప్పటికే రాజమహేంద్రవరం నగరానికి మాస్టర్ ప్లాన్ అమలులోకి వచ్చిందని, కాకినాడకు మాస్టర్ ప్లాన్ సిద్ధం అవుతోందని తెలిపారు. గుడా పరిధిలో కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి కసరత్తు చేస్తున్నామన్నారు. జోనల్ కార్యాలయం రాజమండ్రిలో ఏర్పాటు చేయడానికి కూడా సిఎం చంద్రబాబు అంగీకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడా సభ్యులు రవికుమార్, నాని, గట్టి సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ప్లానింగ్ ఆఫీసర్ సంజయ్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్లు శాంతిలత, సత్యమూర్తి,జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాదరావులు పాల్గొన్నారు. గుడా కార్యాలయం ప్రారంభించిన గన్నికి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ వి విజయరామరాజు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, టిడిపి యువ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు తదితరులు అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు : మంత్రి చినరాజప్ప


సభలో మాట్లాడుతున్న మంత్రి

ప్రజాశక్తి-ఎటపాక

అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఉపముఖ్యమంత్రి బుధవారం ఎటపాక డివిజన్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎటపాక మండలం నెల్లిపాకలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి రెండో రోడు ప్రధాన అంశమైన ఆరోగ్యమే ఆనందం గురించి ప్రస్తావించారు. 65 ఏళ్ళ దాటిన పేద వయో వృద్ధులకు, వైద్యులతో ధ్రువపత్రాలు పొందిన వికలాంగులకు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్‌టిఆర్ గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఏజెన్సీలో వైద్య సౌకర్యాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. విలీన మండలాల వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల నియామకంతో పాటు వైద్యశాలలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నెల్లిపాక పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. పౌష్టికాహారం తల్లీ బిడ్డల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. విలీన మండలాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో హెల్త్ కార్డులు ఉపయోగించుకునేలా అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎంఎల్‌ఎ వంతల రాజేశ్వరి, జెడ్‌పి ఛైర్మన్ జ్యోతుల నవీన్, ఎంఎల్‌సి రత్నాబాయి, శివకుమారి, గిరిజన సలహా మండలి కమిటీ సభ్యురాలు ఫణీశ్వరి, సర్పంచ్ రుక్మిణమ్మ, ఎంపిటిసి సింహాద్రి, ఎంపిపి శ్యామలత, ముమ్మా శ్రీను, కిలారి వెంకన్న, దుద్దుకూరి ఉమాశంకర్, నలజాల శ్రీకాంత్, రావి మాధవరావు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.